
Reg. M. No. 4479.

విడిపత్రిక 2 అణాలు.



ఆంధ్రపత్రిక

316463
Founder: K. NAGESWARA ROW.
WEEKLY EDITION
vol 37. | ANDHRA PATRIKA MADRAS. MONDAY. 14-5-45. పార్థివనామ వైశాఖ శు॥ సదియ | No 36

వేవెల్ రాయబారం విఫలమైనట్లేనా?

భారతసమస్యను ఇక తొక్కిపెట్టడానికి వీల్లేదని అమెరికి వైస్రాయి హెచ్చరిక

ఆశాభంగంతో తిరిగి వస్తున్నాడట

లండన్, మే 12: వైస్రాయి వేవెలు ప్రభువు త్వరలోనే లండనునుంచి బయలు దేరి తిరిగి వస్తాడు. ఏ తేదీని బయలు దేరునో నిర్ధారణగా మాత్రం తెలియదు. అక్కడ బ్రిటిషు మంత్రులతో ఆయన మాట్లాడిన వ్యవహార విషయములలో వేవెలు ప్రభుత్వం [illegible] అవకాశం లేదు.

వేవెలు ప్రభువు ఇక్కడ చేసిన రాజకీయ వ్యవహార చర్చలయందు కృతార్థుడు కాలేదనియు ఆశాభంగంతో నే ఆయన తిరిగి యిండియాకు వస్తున్నాడనియు లండనులోని ప్రముఖు లందరూ సర్వసామాన్యంగా అనుకొనుచున్నారు.

వేవెలు లండనుకు రాబోవుచుండగా ఆయన వైస్రాయి కొంత పెత్తనం [illegible] మాట్లాడుటకు వచ్చుచున్నాడని పత్రికా ప్రతినిధులతో ఇండియా కార్యదర్శి అమెరీ అన్నాడు. [illegible] వ్యవహారములు మాట్లాడుటకొరకే ఆయన వచ్చియున్నట్లయితే ఆ వ్యవహారములలో బ్రిటిషు మంత్రివర్గముతో ఆయన పూర్తిగా ఏకాభిప్రాయుడై వ్యవహారనిర్ణయములు చేసియుంటాడు. అందుకు సందేహం లేదు.

భారతదేశ రాజకీయ సమస్యను పరిష్కరించకుండా ఊరకబెట్టియుంచుటవల్ల ప్రయోజనం లేదని అమెరీతోను, చర్చిలుతోను స్పష్టముగా అన్నాడు. తనమాట సాగనందుకు వేవెలు తన వైస్రాయిపదవికి రాజీనామా యిస్తాడనేమాట అంతగా నమ్మదగినది కాదు. ఒకవేళ ఆయన రాజీనామాయిస్తే ఆయన తరువాత వైస్రాయిగా వచ్చుటకు [illegible] అక్కడక్కడ [illegible] ఆలోచనలో [illegible] ఉన్నారు.

> "హిట్లర్ బ్రిటిషువారి చేజిక్కాడు"
>
> అమెరికన్ రేడియో ప్రతినిధి ప్రకటన
>
> న్యూయార్కు, మే 12: "హిట్లర్ బ్రిటిషువారి చేజిక్కినట్లు తెలుస్తున్నది. అడ్మిరల్ డానిట్జ్ ఇతన్ని వైమ్బర్గ్‌లో ఖైదు చేసి, చివరకు బ్రిటిషువారికి అప్పగించాడని వార్తలు వస్తున్నవి." అని కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ ప్రతినిధి పారిస్‌నుంచి ప్రకటిస్తున్నాడు.

జపాన్ సంధిసూచనలు రూజ్వెల్టు మరణించకముందే

రష్యాద్వారా అమెరికాకు అందాయి

లొంగడమే లాభమని జపాన్ పారిశ్రామికుల అభిప్రాయం

లండన్, మే 12: రూజ్వెల్టు మరణించకముందే జపాన్ రష్యాద్వారా అమెరికాకూ, బ్రిటన్‌కుకూడా, సంధిసూచనలు అందచేసినట్లు ఇక్కడ తెలియవచ్చింది.

ఐతే, మంచూకో, ఫార్మోజా, జపాన్‌దీవులూ తమకే ఉండాలనీ, సైన్యాన్ని, నౌకా, విమానదళాలనూ వశపరుస్తామనీ వారు షరతులు పెట్టారు.

ఈ సూచనలు [illegible] సంతృప్తికరంగా లేవనే ఉద్దేశంతో మిత్రరాజ్యాలవారు జవాబైనా ఇవ్వలేదు.

ట్రూమన్ చక్కని అవకాశం ఇచ్చాడు

[illegible]

లొంగిపోతేనే లాభం

[illegible]

మంగళవారంనాడు పార్లమెంటు సభలు జార్జి రాజుకు [illegible] సమర్పిస్తాయి. ఆ సందర్భంలో పై ఆమోదాన్ని, యుద్ధం గెలవడంలో సామ్రాజ్యదేశాలు చేసిన సహాయానికి కృతజ్ఞతనూ తెలియపరచడం జరుగుతుంది.

గుంటూరు స్త్రీలకళాశాల

లేడీహాంప్టు స్త్రీల కళాశాల ప్రిన్సిపాలు, తదితర ఉపన్యాసకులను కలిగిన భేదాభిప్రాయములను విచారించుటకై ఒక ఉపసంఘము కళాశాల పాలకవర్గముచే ఇటీవల నియమింపబడెను. ఈసంఘము శ్రీయుత రా॥ బ॥ తెల్లాకుల జాలయ్య, [illegible] సుబ్బయ్య, [illegible] రావు, ఉపసంఘ సభ్యులు, గుంటూరు పురపాలక సంఘ భవనంలో సమావేశమై విచారించారు. రిపోర్టును తయారుచేశారు. శ్రీయుత సంజీవరెడ్డి, కవి [illegible] ఈ సమావేశమునకు హాజరయ్యారు.

రష్యాకు వలసరాజ్యకాంక్ష?

ప్రెసిడెంట్ ట్రూమన్‌కు మొలటోవ్ తమ కోర్కెలను తెలియజేశాడా!

మంచూరియా, కొరియా, ఫార్మోసాలు కావాలన్నట్లు ధృవపడని వదంతులు

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 12: సామ్రాజ్యదాహంతో సోవియెట్‌రష్యా వలసరాజ్యాలను స్థాపించుకోబోతున్నదా అనే సమస్యను ఇక్కడ సమావేశమైన మిత్రరాజ్య ప్రతినిధులు ఎదుర్కొనవలసివచ్చిందనీ, ఇందుకు ధర్మకర్తృత్వ విధానం విషయంలో రష్యన్ ప్రతినిధులు హఠాత్తుగా ప్రతిపాదించిన సవరణలేనని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి పాల్‌స్కాట్ రాంసైన్ తెలియచేస్తున్నాడు. సోవియెట్ ప్రభుత్వప్రతినిధులు చేసిన ఆశ్చర్యకరమైన సవరణలను రాజకీయ నిపుణులు బహుజాగ్రతగా పరిశీలించడం జరిగింది. ఈ విధమైన వలసరాజ్య కాంక్షను రష్యా కనబరచడం ఇదే మొదటిసారి.

పసిఫిక్‌రంగంలో కొన్నిప్రాంతాలను రష్యాకు ప్రత్యేకించేవిషయమై సోవియెట్ విదేశాంగమంత్రి మొలటోవ్ ప్రెసిడెంట్ ట్రూమన్‌తో వాషింగుటన్ నగరంలో చర్చించాడనికూడా ధృవపడనివార్తలు తెలుపుతున్నవి.

రష్యా ఈ క్రిందిమార్పులను కోరినట్లు లండన్‌నుంచికూడా మరికొన్ని వదంతులు (ఇవీ ధృవపడలేదు.) వినవస్తున్నవి. (1) మంచూరియా రష్యా ఆక్రమణ కిందికి రావడం (2) కొరియాను సోవియెట్ రక్షణకింద వుంచడం (3) రష్యా-జపాను యుద్ధానంతరం. జపాను ఆక్రమణకిందికి పోయిన భూభాగాలను ఇతర ఆస్తులను తిరిగి రష్యావరం చేయడం. (4) ఏదోవిధంగా ఫార్మోసాను రష్యా ఆధ్వర్యంకిందకి మార్చడం.

అమెరికా ప్రతిపాదనలకు రష్యావారు సూచించిన సవరణలకు సమర్థిస్తూ ధర్మకర్తృత్వవిషయాలలో నిపుణుడైన ఒక వ్యక్తి రాయిటర్ విలేఖరితో ఇట్లాఅన్నాడు: భద్రతా సంఘములో స్థిరంగా సభ్యులుగా ఉండేవారు భవిష్యత్ ప్రపంచశాంతి విషయంలో ఎంతో బాధ్యత వహించవలసి ఉంది. కనుక ప్రాదేశిక ప్రాధాన్యంగల ప్రాంతాలను వంచుకోవడంలో వీరందరూ కలిసికట్టుగా వ్యవహరించాలి.

రష్యాకు సామ్రాజ్యం నిర్మించుకోవాలన్న ఉద్దేశం ఏమాత్రంలేదు. ఆక్రమిత ప్రజలపై అధిపత్యం వహించడానికి ఆదేశపు ఆశయానికి అదికేవలం విరుద్ధం.

మంచూరియా కొరియాలు స్వతంత్రాలై తమను తాము పాలించుకోవలసిందే [illegible] సోవియట్ యూనియన్‌లో చేరడం మానడం ఆదేశాలే నిశ్చయించుకోవాలి.

ఫార్మోజా విషయంలో అందులోని కొన్ని భాగాలుగాక ప్రదేశాలుగాక అవి భద్రతా సంఘం యాజమాన్యాన ఉండాలి.

ఒక సోవియెట్ ప్రతినిధి మాట్లాడుతూ ఈ విషయంలో మేము [illegible] ఆదేశానికి బదులు [illegible] అన్న పదాన్ని వాడుతూ [illegible] అదే సమంజసమైనదని తమ ఉద్దేశమని అన్నాడు.

జనరల్ వేగాండ్ అరెస్టు

ఫ్రాన్సు పతనం పొందినాడు [illegible]

పోలిష్‌సమస్య: రష్యాపట్టు

అరెస్టయిన పోలిష్‌నాయకుల విచారణకు సన్నాహాలు

వాషింగ్టన్, మే 12: 16 మంది పోలిష్ నాయకుల అరెస్టువిషయమై పూర్తి వివరాలు తెలుపవలసిందిగా చర్చిలూ, ట్రూమనూ కోరినదానికి స్టాలిన్ ఇంతవరకూ ఏవిధ సమాధానం ఇవ్వలేదని అధికారికంగా తెలిసింది.

ఇటీవల జరిగిన [illegible] పోలిష్ ప్రభుత్వప్రతినిధ్యాన్ని గురించి యీమే చర్చింపబడిందికాని, అరెస్టయిన వారి ప్రసక్తి రాలేదు.

పోలండుసమస్య విషయంలో మిత్రరాజ్యాలవారు ప్రస్తుతపరిస్థితి ఆధారంగా ఇంకా ఏమైనా చర్చించవలసిఉంటే ప్రయోజనం ఏమీ ఉండదని స్టాలిన్ చెప్పినట్లు [illegible] లండన్‌పత్రికలు ప్రకటించాయి. [illegible] అమెరికా [illegible] అన్నాడు.

పోలిష్‌నాయకుల విచారణకు సన్నాహాలు

అరెస్టయిన పోలిష్‌నాయకుల విచారణకు సన్నాహాలు [illegible] యున్, [illegible] న్యాయాధికారులను నియమించడం న్యాయమని 'సండే అబ్జర్వర్' పత్రిక వ్రాసింది.

పూర్వం పోలిష్ రహస్యోద్యమ సైన్యానికి నాయకుడుగా ఉండిన జనరల్ [illegible] ఇవ్వాళ ఇంగ్లండు వచ్చాడు. వార్సాలో తిరుగుబాటు లేవదీసిన సందర్భంలో ఇతడు ప్రఖ్యాతికి వచ్చాడు. అప్పుడు జరిగిన 63 రోజుల యుద్ధంలో లండన్‌లోని పోలిష్ ప్రభుత్వం ఇతన్ని పోలిష్‌సేనల సర్వసేనాధిపతిగా నియమించింది. అప్పుడే మాస్కోలోని పోలిష్‌వర్గం ఇతన్ని 'మోసగాడు' అని ప్రకటించింది. తర్వాత రష్యన్లు, ఇతడు జర్మనీకి సాయపడ్డాడని నిందించారు. మే 6 న అమెరికా 7 వ సైన్యం ఇతన్ని జర్మన్లనుంచి విడిపించింది.

ఫ్రిస్కో సభకు రష్యన్ ప్రతినిధులు

మాస్కోకు [illegible] ఏర్పాటులు

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 12: [illegible]

కామన్సులో భారతదేశచర్చ

వేవెలు తిరిగివచ్చువరకు జరుగదు

లండన్, మే 12: బ్రిటిషు కామన్సు సభలో భారతదేశ పరిస్థితుల చర్చకు తేదీ యింకను నిర్ణయింపబడలేదని అధికారికముగా తెలియుచున్నది. రాబోవు వారాంతమునవచ్చు విట్సన్ టైడ్ సెలవు తరువాత [illegible] ఈ విషయమై చర్చ జరుపవలెనని [illegible] భారతదేశ పరిస్థితులను [illegible] చర్చించు అవకాశం [illegible] చేయు ఆవశ్యకత యేర్పడవచ్చును అని వారనుచున్నారు.

ఇది యిట్లుండగ, విట్సన్‌టైడు తరువాత బర్మా పరిస్థితులపై చర్చజరుగును అని కొందరు తలచు. ఇట్టిచర్చ జరుగునని కొంతకాలము క్రిందట ప్రభుత్వమువారు వాగ్దానము గావించియుండిరి.

విజయలక్ష్మి దైనందిన చర్య

అవిరళోత్సాహంతో భారత సమస్యను గురించి ప్రచారం

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 12: నెహ్రూగారి సోదరి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఒక్కతే అయినప్పటికీ అవి చలాకీగా తన కార్యక్రమాన్ని నడుపుతున్నదని రాయిటరు ప్రత్యేక విలేఖరి [illegible] వ్రాస్తున్నాడు. శ్రీమతి విజయలక్ష్మి [illegible]

ఈ అవకాశాన్ని శ్రీమతి విజయలక్ష్మి పూర్తిగా వినియోగించుకుంటున్నది. వారంలో ఏడురోజులూ ఎడతెరిపి లేనిపనే.

ప్రతిరోజూ ఉదయం 8 గంటలయేసరికల్లా విశ్రాంతిలేకుండా టెలిఫోనులో ఎవరో ఒకరు ఆమెకు ఫోనుచేస్తూనే వుంటారు.

"ఇంటర్ ప్రెస్ ఇంపార్ట్" అని ఏ పత్రికా విలేఖరో ఫోనులో కోరుతారు. అప్పటికే ఆనాటి కార్యక్రమంతో ఆమె [illegible]

[illegible] రు. ఆమె "ఆటోగ్రాఫ్" కోసమో, ఛాయాచిత్రం తీయడంకోసమో వీధులలో జనం ఆమెచుట్టూ మూగుతారు. ప్రఖ్యాత హాలీవుడ్ నటుడు జేమ్సుగాగ్ని ఇక్కడే ఒక హోటలులో బసచేసివున్నాడు. ఈ నటుణ్ణి చూసిన జనం నిన్న హోటలులో విజయలక్ష్మి సంతకం కోసం ఆమెచుట్టూ ఒకమూక చేరింది.

శాన్‌ఫ్రాన్సిస్కో నగరంలోవున్న చైనా పేటను ఇటీవల విజయలక్ష్మి చూడవచ్చింది. ఆ చైనాపేటలో కొంతమందిగా వున్న పెద్దబజారులో పోతూ ఆమెకి న్యూఢిల్లీలో చాందినీ చౌకు జ్ఞాపకం వచ్చిందన్నది. అక్కడున్న అమెరికన్ దుకాణాల సేలు కూడా చూసింది.

కుమార్తె చంద్రలేఖ చదువు వెల్లెస్లీకాలేజీలో ఇక కొన్ని మాసాలలోనే పూర్తి అవుతుంది. పరీక్ష కాగానే పట్టభద్రురాలవుతుంది. కాబట్టి చంద్రలేఖకు విందు బహుమానం కొని ఇవ్వాలనుకుంటున్నది విజయలక్ష్మి.

అవతావ్యాత ఇండియన్ [illegible] కార్యాలయానికి వెళ్లి తనకు వచ్చే ఉత్తరాలన్నిటినీ చూసుకుంటుంది. విందులకు "కాక్ టెయిల్" పార్టీలకు, బహిరంగ సమావేశాలకు రమ్మని ఆమెకోసం ఏన్నోన్నో ఆహ్వానాలు అక్కడ ఎదురు చూస్తుంటవి. ఎవరికైనా ఉత్తరాలు వ్రాయవలసివుంటే అక్కడే కూర్చుని వ్రాసివేస్తుంది. అవసరమైతే, పత్రికా ప్రకటనలను చెప్పి వ్రాయిస్తుంది. కొంతమంది ప్రముఖ రాజకీయవేత్తలను తన గదికే ఆహ్వానించి సలహాలు ఇస్తుంటుంది. [illegible] ఇరాక్, సౌదీ అరేబియా మొదలైన [illegible] రాజ్యాంగమంత్రులను తన గదిలోనే సమ్మానించింది.

ప్రతి సాయంత్రం ఎక్కడో ఒకచోట ఆమె గౌరవార్థం విందు జరగడమో, ఆమెచేత రేడియో ప్రసంగం ఏర్పాటు చేయడమో, జరుగుతూనే వున్నది. సాధ్యమైనంతమందికి భారత స్వాతంత్ర్య సమస్యనుగురించి శక్తికొద్దీ ఆమె సువిదితం చేస్తున్నది. ఒకచోట ఇచ్చిన ఉపన్యాసం, మరొకచోట ఇవ్వకుండాటాపెను.

రాత్రి 10 గంటలకు ఆమెబసకు వెళ్లిపోతుంది.

అమెరికా ధర్మకర్తృత్వం

ఫ్రిస్కో సభలో రష్యాప్రతికూల సవరణలు

శాన్‌ఫ్రాన్సిస్కో, మే 12: వలసరాజ్యాలపై ధర్మకర్తృత్వ విధానంలో అమెరికన్ ప్రభుత్వం చేసిన సూచనలలో సోవియెట్ రష్యా ప్రతినిధులు సవరణ వరంపరను ప్రతిపాదించి మిగతా సభ్యులను ఆశ్చర్యచకితులను చేశారని రాయిటర్ ప్రత్యేక విలేఖరి పాల్‌స్కాట్ రాంసైన్ తెలియచేస్తున్నాడు.

పసిఫిక్‌లో యుద్ధ ప్రాధాన్యం గల కొన్ని ప్రాంతాలను అమెరికా తన స్వాధీనంలో వుంచుకోవాలని ఉద్దేశిస్తున్నది. అమెరికా వేసుకున్న ఈ ప్లానులు రష్యన్ ప్రభుత్వం "వీటో" చేయడానికి ఈ కొత్త సవరణలద్వారా అధికారం ఏర్పడుతుంది.

సోవియెట్ ప్రతినిధుల ప్రతిపాదనల కారణంగా నూంజేబటి రాజ్యాల [illegible] భవిష్యత్తునుగురించి జరుగుతున్న చర్చలలో పూర్తిగా కొత్త పరిస్థితి ఏర్పడింది. అమెరికా వేసిన ప్లానును అనుసరించి ఆ ప్రభుత్వం ఆక్రమించే దీవులు [illegible] "యుద్ధప్రాధాన్యం గల" ప్రాంతంగానే [illegible]

[illegible] ఇట్టిసందర్భంలో [illegible] వరకు ప్రతిపాదించిన [illegible]

రష్యన్ ప్రతిపాదనల విషయమై అమెరికన్ నావికాశాఖ తీవ్రమైన ప్రతిఘటనను సాగించేదనుకుంటారో, ఈ సమస్యపై చర్చ చాలాకాలం పట్టవచ్చు. దరిమిలా మిత్రరాజ్య ధర్మకర్తృత్వ ప్రణాళిక ఆలస్యంగా నెలకొనగలదని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

ఇంగ్లండు పునర్నిర్మాణానికి జర్మన్లు కూలీలా?

లండన్, మే 12: బ్రిటన్‌లో ఉన్న జర్మన్ ఖైదీలు వచ్చే వారంనుంచీ, జర్మన్ విమానదాడులవల్ల ధ్వంసమైన రస్తాలనూ, కట్టడాలనూ పునర్నిర్మించడానికి ప్రారంభిస్తారు. వీరిలో చాలామందిని లండన్ తీసుకువస్తారు. మిగతావారిని రాష్ట్రాలకు తీసుకుపోతారు.

గోర్లు చేయడం మురుగు కాల్వలు బాగుచేయడం ఇళ్లుకట్టుకోవడానికి స్థలంలో [illegible] వీధులలోని చుక్కలు దూరగా ఊడ్చి బాగుచేయడం ఈ పనులన్నీ జర్మన్లు చేస్తారు.

జర్మన్ల ఖైదీలు [illegible] ప్రయాణం చేయిస్తారు. జర్మన్లు [illegible] ప్రకారం ఇవ్వాలి. ఈ కూలిలో కొంతభాగమే వాళ్ళకు ఇస్తారు. మిగతాదానిని [illegible]

దూరప్రాచ్యయుద్ధము రెండు సంవత్సరాలు

వాషింగ్టన్, మే 11: విదేశీయ అర్థికనిర్వహణశాఖాసభ్యుడు [illegible] ప్రెస్‌వారితో ఈవిధముగా చెప్పినాడు.

"జపాన్ వారితో అఖరుపోరాటము మంచూరియాలో జరుగుతుంది. ప్రతి రెండుసంవత్సరాలకన్నా జపానువారు మంచూరియాలో పారిశ్రామిక యంత్రాగారాలను పెంచుతూ ఉన్నారు. మిత్రరాజ్యాలవారు ఆప్రాంతములో దిగినప్పటి నుంచి మంచూరియానుంచి జపానువారిని తొలగించడము చాలా కష్టసాధ్యము. రష్యనులు యుద్ధములో పాల్గొనక పోయేట్లయితే జపానువారిని [illegible] రెండుసంవత్సరాలు పడుతుంది. [illegible] జపాను [illegible]"

[illegible], మే 12: [illegible]

కేశకలాపం

ఉత్తరాలు

మౌనవ్రతం

1920-21 లలో నా కప్పటివరకు పరిమితమైన జనసంపర్కం అనంతం అయిపోయింది. ఇది నా మాటలకు విశేష ప్రభావాన్ని కలిగించింది. ... మహాత్మాగాంధీ.

నమస్కారం

... లూయీ ఫిషర్.

ఆక్రమిత జర్మనీ

మిత్రసైనిక ప్రభుత్వ పాలనా విధానం

"జర్మన్ ప్రజలు సుశిక్షితులా, ఆజ్ఞాబద్ధులా"

... జర్మన్ ప్రజలు ఆశ్చర్యచకితులు అయిపోయినారు. ఆక్రమించుకొన్నచోట జర్మన్ ప్రజలు వినయవిధేయతలతో ఏమి చెప్తే అది చేయసాగినారు. ఒక పట్టణాన్ని కాని ఒక మహానగరాన్ని కాని ఒక ప్రాంతాన్ని కాని ఆక్రమించుకోగానే తొట్రుపడకుండా మిలిటరి ప్రభుత్వం స్థాపనకు ఎంతో వీలు అయింది.

విచారణ ఫలితం

... సారలాండ్ ఆక్రమణను కొంచెము కష్టముతోనే జర్మనులు అంగీకరించినారు. ... కేవలము విరక్తివల్ల అన్నిటికీ అంగీకరిస్తున్నారని ...

... నాజీపద్ధతులమీద భ్రాంతి వదలిపోయింది అని మిత్రరాజ్యాల మిలిటరి ప్రభుత్వాధికారులు చెప్తున్నారు.

నాజీ ప్రభుత్వము పోయింది. ప్రజలు ... అయినా నాజీ నాయకులు పలాయనము అయి పోకుండా ... ప్రాంతమును ఆక్రమించు ...

నాజీపద్ధతులపై భ్రాంతిలేదు

వినయ విధేయతలు

... అమెరికనులు ఆక్రమించుకొనడమే ఎక్కువగా అభిలషిస్తున్నారు. ఇది నిస్సంశయము. జర్మనీలో బ్రిటిషు ఆక్రమణము ఇంకా పూర్తికాలేదు. అందువల్ల బ్రిటిషు వారి విషయములో జర్మనీ అభిప్రాయము యింకా తెలియలేదు.

రష్యనులంటే అమితభయం

... పతనముతో జర్మనీలో క్షాత్రనాయకులు బయలుదేరుతారని కొందరున్నా, అట్లా కాకుండా మిలిటరీ ప్రభుత్వము బహుకాలము తటాలున ... జర్మనీ స్వభావము ఏమీ లేదని కొందరున్నా అంటున్నారు.

బహుకాలం మిలిటరీ ప్రభుత్వం

"జపాన్ జర్మనీ సేనల కలయిక సంభవించివుంటే"

యుద్ధపరిణామం గూర్చి

హార్లీ వి. యుసిల్ ఊహాగానం,

అమెరికన్ నౌకాదళము తాత్కాలికంగా అప్పుడు యుద్ధసన్నాహంలో లేకపోవడంవల్ల జపాన్ నౌకాదళం తనయావచ్ఛక్తిని బ్రిటిష్ నౌకాదళంమీద ప్రయోగించింది. ఆ సందర్భంలో ఆస్ట్రేలియా, న్యూజిలాండు ఇండియాల తాలూకు నౌకాదళములు బ్రిటిష్ నౌకాదళములతోపాటు ...

... ఆస్ట్రేలియా న్యూజిలాండులు ధరించవలసివచ్చేది.

ఈ విధంగా జపానును నిరోధించడం వల్ల మిత్రరాజ్యాలు తమ బలమును పూర్తిగా కేంద్రీకరించి జపానును ఓడించుటకు సిద్ధంగా నున్నవి. జపాను వారి వినాశనము త్వరలోనే సమీపిస్తున్నది. యూరోపులో పనిపూర్తికాగానే ఇంగ్లాండున్నూ బ్రిటిష్ సామ్రాజ్య దేశములున్నూ తమ సర్వశక్తులను పెసిఫిక్ రంగంలో ప్రయోగించి జపాను భరతం పట్టిస్తాయి.



యువకా ఇటు రమ్ము...శత్రువులు పారిపోవుచున్నారు
ఇదే సమయము - వారిని నాశనము చెయ్యి !

భారత పరిశ్రమల అభివృద్ధి: కేంద్రప్రభుత్వ విధాన పరిశీలన

దక్షిణ ఇండియాలో వనస్పతి నెయ్యి ఫాక్టరీ

['ఆంధ్రపత్రిక' న్యూఢిల్లీ విలేఖరి]

భారతదేశంలోని యంత్ర పరిశ్రమలను ఉత్తరోత్తర ఏవిధంగా వృద్ధిచేయవలెననే విషయమై ఇండియా గవర్నమెంటువారొక ప్రకటన చేసియున్నారు. దానిలోని రెండు అంశములను భారతీయప్రముఖులు తీవ్రంగా ఖండించి అధిక్షేపించారు. కొన్ని పరిశ్రమలను ప్రభుత్వమువారే స్వాధీనంలో నిర్వహిస్తారట. ఈ విషయంలో ఆక్షేపణలు బయలుదేరాయి. పరిశ్రమలలో ఏదో ఒక సంఘంవారికి ప్రత్యేకంగా అత్యధిక ప్రాబల్యం కలుగకుండా నివారించవలెనని గవర్నమెంటు సూచించినారు. ఈ విషయమై కూడా ఆక్షేపణలు వచ్చాయి.

ఆక్షేపణలకు సమాధానం:

కొన్ని పెద్ద పెద్ద యంత్రపరిశ్రమలు ప్రభుత్వమువారి అధీనంలో ఉంచడంవల్ల జనసామాన్యానికి పనిపాటులను గవర్నమెంటువారు పుష్కలంగా కల్పింపగల్గుతారు. ఇండియా రాజ్యాంగచట్టమునందు వ్యాపార విషయములో ఆంగ్లేయులకు కొంత అభిమానం చూపవచ్చునని నిబంధింపబడి ఉన్నది. అట్టి పక్షపాత విచక్షణ నిబంధనల బాధ తొలగించవలెనంటే, పెద్ద పెద్ద పరిశ్రమలను నిర్వహించే అవకాశము తెల్లవారికిగాని నల్లవారికిగాని లేకుండా ప్రభుత్వమే స్వయంగా నిర్వహించుట శ్రేయస్కరంగా ఉంటుంది. ఈ విధంగా పైజెప్పిన ఆక్షేపణలకు సమాధానము లొసంగబడినవి.

యంత్రపరిశ్రమల విషయములో వెనుకబడియున్న రాష్ట్రములు కొన్ని ఉన్నాయి. అటువంటి రాష్ట్రములలో యంత్రపరిశ్రమలను ముఖ్యంగా ప్రోత్సహించవలెను. గనుక, పెద్దపెద్ద పరిశ్రమలకు సంబంధించిన వ్యవహార బాధ్యతను రాష్ట్రీయ ప్రభుత్వములను తొలగించి కేంద్రప్రభుత్వమే యీ వ్యవహార బాధ్యతను వహింప దలంచియున్నది. కనుక, యిట్టి అధికార బాధ్యతను కేంద్రప్రభుత్వము వహింప దలంచినందుకు మహమ్మదీయాధిక్యత గల రాష్ట్రాలు ఆక్షేపించి అభ్యంతరములు చెప్పనక్కరలేదు. రాష్ట్రీయ ప్రభుత్వములందే పెద్దపరిశ్రమల గూర్చిన శాసనాధికారం ఉన్నట్లయితే, బొంబాయిలో గాని అహమ్మదాబాదులోగాని మరికొన్ని బట్టల మిల్లులు నిరాటంకంగా ఏర్పాటు కాగలవు. ఉత్తర హిందూస్థానంలో ఇంకా మరికొన్ని వనస్పతి నెయ్యి ఫ్యాక్టరీలు ఏర్పాటుకాగలవు. ఇప్పుడు ఇండియా పశ్చిమకోస్తా ప్రాంతంలోను, దక్షిణ ఇండియాలోను వనస్పతి నెయ్యి ఫ్యాక్టరీలను ఏర్పాటుచేయడం మంచిదని సూచిస్తున్నారు. ఈ విధంగా ఏ ఫ్యాక్టరీలను ఏ ప్రాంతంలో యెంతవరకూ ఇకముందు సృష్టిచేయవలెనో కేంద్రప్రభుత్వం నిర్ణయించడమే మంచిది.

బొంబాయి వర్తక ప్రముఖులు తయారుచేసిన ఆర్థికాభ్యుదయ ప్రణాళికలో కూడా, ఎవరో కొందరు వర్తక ప్రముఖుల చేతులలో పరిశ్రమలను ఒప్పగించుటవల్ల ప్రజలలో వివిధ ప్రాంతాలవారికీ ఆదాయలాభములు సమానంగా ఉండవు. అని వ్రాశారు.

కంపెనీ చట్ట సవరణ

కనుక, గవర్నమెంటువారే అనేక పెద్ద పరిశ్రమలను తామే స్వయంగా నిర్వహించి వెనుకబడియున్న కులములవారికి ముఖ్యంగా వివిధ పరిశ్రమలయందు శిక్షణ యొసంగి వారికి జీవనోపాధులను చూపించి వృద్ధిలోనికి తీసికొనివస్తారు. జాయింటు స్టాకు కంపెనీల చట్టమునుకూడా గవర్నమెంటువారు సవరిస్తారు. ఏ వ్యక్తియైనను కొన్ని వ్యాపారసంస్థలయందు కంటె ఎక్కువ సంస్థలయందు డైరెక్టరుగాగాని మేనేజింగు ఏజెంటుగాగాని ఉండుటకు వీలులేదని కంపెనీల చట్టమును సవరించగలరు.

జాతీయప్రభుత్వం ఏర్పడితే, పారిశ్రామికాభివృద్ధి ఎక్కువ సక్రమంగా జరుగగలదని మేమలు ప్రభువుకూడా అంగీకరించారు. కాని జాతీయప్రభుత్వం ఏర్పడేవరకు పారిశ్రామికాభివృద్ధి ప్రణాళికను తయారుచేయకుండా నిలిపియుంచ నక్కరలేదని ఆర్దేషిర్ దలాలుగారు అన్నారు. మా తర్వాత ప్రభుత్వ కార్య నిర్వాహకులుగా ఎవరు వచ్చినప్పటికి యీ అనంతరాధికారులు మేము తయారుచేసిన యీ ప్రణాళికకు కట్టుబడియుండ నక్కరలేదు. వారు దీనిని ఆమోదించకపోతే సవరించుకోవచ్చును. లేదా రద్దుచేసుకోవచ్చునని దలాల్ గారు అన్నారు.

రెండు లోపములు

ప్రభుత్వమువారు ప్రకటించిన ఆర్థికాభివృద్ధి ప్రణాళికలో రెండు లోపములున్నాయి.

"బ్రిటిషు యిండియాసంస్థానాలకున్నూ ఒక విశిష్టమైన పరస్పర సామరస్యంతో ఆర్థికాభివృద్ధి జరగాలి. ఆవిషయమై సంస్థానాలతో సంప్రతింపులు జరుగుచున్నాయి.

పరిశ్రమలకు లైసెన్సులను జారీచేసే బోర్డు చాలా కట్టుదిట్టమైనదిగా ఉండాలి. ఈ విషయమై దలాలుగారు ఇంగ్లాండుకు వెళ్లి అచట లైసెన్సింగుబోర్డు ఎట్లా వ్యవహరించుచున్నదో స్వయంగా చూచి వస్తారు.

మారకపు రేట్లు తగ్గితే

ద్రవ్యవిషయంలో యితర దేశాలతో మారకపురేట్లు వగైరాలు యుద్ధానంతరం ఎట్లా ఉండగలవో ఉత్తరోత్తర ద్రవ్యపరిస్థితులు ఏరీతిగా పరిణమించగలవో ఇండియా ప్రభుత్వఖజానా సభ్యులు నిర్ణయించవలసి యున్నది. అనేక స్కీములమీద అనేక వేలకోట్ల ద్రవ్యం వెచ్చించవలసి యుండును. లైసెన్సులు ఇచ్చేవారికి చాలా లాభకరమైన అవకాశములు ఉంటాయి. కనుక అట్టి అధికారులలో లంచగొండితనం లేకుండా బందోబస్తు చేయాల్యాలి.

వ్యాపారపరిశ్రమలు వృద్ధికావడంవల్ల బస్తీలు వృద్ధి అవుతాయి. ఆగా నగరముల స్థానిక స్వపరిపాలనా విధానంకూడా చాలామార్పు చెందాలి. అందుకోరకై స్థానిక పురపాలక సంస్థలకు ఎక్కువ అధికారాలు యివ్వాలి. స్థానిక స్వపరిపాలనా చట్టమును సవరించాలి. అందు నిమిత్తమై రాష్ట్రీయ ప్రభుత్వములతో ఇండియా గవర్నమెంటు సంప్రతించుచున్నారో లేదో సంశయాస్పదంగానే ఉంది."

కిసాన్‌సభ రాజకీయాలు

స్వామీ సహజానంద్ ప్రసంగము

కిసాన్ సభలో కమ్యూనిస్టులు తిరుగుబాటు చేశారని అ. భా. కిసాన్ సభాధ్యక్షుడు, స్వామి సహజానంద సరస్వతి ఇవ్వాళ బీహారు రాష్ట్రీయ కిసాన్‌సభ 12 వ సమావేశంలో ప్రస్తావించాడు. కిసాన్‌సభ నియమావళిని ఆచారాన్ని కమ్యూనిస్టులే ఉల్లంఘించారన్నాడు. ఇలా తిరుగుబాటు చేస్తుంటే కిసాన్ సభ అన్యాక్రాంతమవదు వదులుకోవద్దా అనే ఆలోచన కలిగింది! గాని తరవాత మనస్సు మార్చుకొని అధ్యక్షుడుగానే ఉంటూ కమ్యూనిస్టులకు, వారి వశ్యమైన కిసాన్ సభలకు అటకాయించానన్నాడు. బీహారు సభ కమ్యూనిస్టులను, వారి అభిమానులను వెలివేసింది.

కమ్యూనిస్టు కిసానులు భూధన స్వామ్య, సామ్రాజ్య విధానాలతో రాజీపడ్డారని స్వామి ఆరోపించాడు. హిందు ముస్లిం ఐక్యతకు పాకిస్థాన్ పరమౌషధమని వారి అభిప్రాయము. వారి దృష్టిలో ముస్లింలీగు ఖాయిదే ఆజమూపరమార్గాలు. జాతీయ మహాసభ హిందూసంస్థ అంటూను కిసాన్‌సభను కమ్యూనిస్టుపార్టీ ప్రచారానికి వినియోగించుకుంటున్నారు.

కొన్ని రాష్ట్రసభలు వారివశ్యం అయినా నేను ఇంకా అధ్యక్షుడుగా ఉంటున్న అ. భా. కిసాన్‌సభకు అనుబంధంగా అన్నిరాష్ట్రాల్లోను రాష్ట్రసభలు సుఘటితంగా పనిచేయడానికి ఎంతోకాలం పట్టదని స్వామీజీ సెల్లవించారు.

కాంగ్రెస్ కిసాన్‌సభ సంబంధాలను వివరిస్తూ ఇలా చెప్పాడు. దేశ స్వాతంత్ర్యానికి కంకణం కట్టుకున్న రాజకీయ మహాసంస్థ కాంగ్రెసు. కిసాన్ సభ ప్రత్యేక స్వతంత్ర సంస్థగానే ఉండాలి. జాతీయవాదులు సభా వ్యవహారం నడపాలి. కాంగ్రెసే దేశానికి స్వారాజ్యం తేగలదు. కాంగ్రెసును బలిష్ఠంచేయడమే కిసాన్‌సభ ఆశయము. కాని ఆపైనకు రాజ్యాధికారం ప్రజలకు అంటే కిసాన్‌సభలకు లభించవలెను. ప్రభుత్వతంత్రంమీద ప్రజలకు అధికారం లేకుంటే, స్వాతంత్ర్యం అర్థరహితమౌతుంది.

యూరపులో విజయం సాధించుకొని, భారతజాతీయ కాంక్షలు క్షీణించినవనుకోవద్దని స్వామిజీ బ్రిటిషుప్రభుత్వాన్ని హెచ్చరించాడు. పాతయుద్ధంవల్ల జాతీయోద్యమానికి గొప్ప ఉపకారమొచ్చింది. ఈ యుద్ధంవల్ల జాతీయోద్యమం అనేందుకు మరింతదగ్గిరపడుతుంది.

సర్దారు పటేలు ఉపవాసం?

పూనా, మే 9: పూనాలోని ఎర్రవాడా జెయిలులోనున్న సర్దారువల్లభాయి పటేలుగారి ఆరోగ్యస్థితిని వైద్యులు పరీక్షచేశారనియు అధికారులు భిన్నాభిప్రాయములనియు, అందువల్ల పటేలుగారు గత రెండువారములనుండియు ఉపవాసము చేయుచున్నారనియు వదంతి వ్యాపించింది. పూనాలో దరియాప్తులు చేయగా యీ వదంతి అసత్యమని తెలిసినది. పటేలుగారు ప్రస్తుతం మంచి ఆరోగ్యంగానే ఉన్నారు.

ఐర్లండులో మే 11 రాత్రినుంచి సెన్సార్‌షిప్ (వ్రాతకోతలపరీక్ష) రద్దు చేసినారు.

జంషెడ్పూరపు ఉత్తర విభాగపుమాము నివారణ సంఘంవారు ఉత్తరవిభాగాలలో సేవాకార్యాలకుగాను డా॥ గురుమూర్తిగారికి 2 వేల రూపాయలను సిక్కు సంపారు.

లోక శాంతిరక్షణకు జన్మనిగ్రహాం కూడా ఉపాయంగా పెట్టుకోవలెనని లాహోరు సంతానకట్టుసంఘ కార్యదర్శి శాన్ ఫ్రాన్సిస్కో సభకు విన్నవిస్తున్నారు. జనవృద్ధిని అరికట్టకుండా శాశ్వతి శాంతిరాదని, నైరాలు సమయ రాలి కడే మార్గమని ఈయన అభిప్రాయము.

గంటలపంచాంగం

పార్థివ సం॥ వైశాఖ శు॥ తదియ
1945 సం॥ మే 14 సోమవారం
సో॥ తని రా 8-50 మృగ రా 9-28
న చై 5-48 కు

మే 15 చవితి మంగళవారం
మం॥ చవి సా 7-40 ఆర్ద్రా రా 9-3
తేన ఉ 7-14 కు

ఆంధ్రపత్రిక

ఒరు లేయవి యొనరించిన, నరవర యప్రియము తన మనంబున కగు, దా నొరులకు నవి సేయకునికి, పరాయ ణము పరమధర్మపథముల కెల్లన్.
(మహాభారతము)

1945-వసం॥ మేనెల 14-వ తేది
సోమవారము

ఒకయుద్ధం అంతం: రెండోయుద్ధ ఆరంభం

ఐరోపా యుద్ధం రణరంగాల్లో సమాప్తమైంది. రాజకీయ రంగంలో ప్రారంభమైంది. మిత్ర రాజ్య ప్రభుత్వాలు సట్టి దలవహించి యుద్ధంలో విజయం సాధించినవిగాని, యుద్ధానంతర శాంతిని స్థాపించటానికి మాత్రం సమర్థములై వున్నట్లు కనుపించదు. ప్రపంచశాంతి స్థాపనకై ఏర్పరచ బడిన శాన్‌ఫ్రాన్‌సిస్కో సభో దంతమే ఇందుకు సాక్ష్యం. నామకః నలభైఆరు దేశాల ప్రతినిధులీ సభ నలంకరించినప్పటికీ బ్రిటను, అమెరికా, రష్యాలు మాత్రమే ముఖ్య పెత్తనదారులు. తక్కిన దేశాల వారందరూ తల లూపవలసిన వారే. బ్రిటను అమెరికాల కుండే పొరపొచ్చెము లంతగా బయటికి పొక్కలేదు. కాని, ఒక వైపున బ్రిటను అమెరికాలకున్నూ, రెండవ వైపున రష్యాకున్నూ మధ్య నుదయించిన విభేదములు దినదిన ప్రవర్ధమాన మవుతున్నవి. శాన్‌ఫ్రాన్‌సిస్కో సభలో రష్యా కోరిన మూడువోట్లను నిరాకరించలేక బ్రిటను, అమెరికా లందుకు అంగీకరించినవి. బ్రిటను, అమెరికాల అంగీకారం లేకుండానే రష్యా ఆస్ట్రియాలో నూతన ప్రభుత్వాన్ని స్థాపించింది. బ్రిటను అమెరికా లిందుకు ఆక్షేపించినవి. కాని రష్యా మాత్రం ఇంతవరకేమీ చలించలేదు. లుబ్లిన్ ప్రభుత్వానికి శాన్‌ఫ్రాన్‌సిస్కో సభలో ప్రాతినిధ్య మివ్వవలెనని రష్యా కోరింది. బ్రిటను అమెరికా లందుకు అంగీకరించలేదు. సోవియటు ప్రభుత్వం చేత ఖైదు చేయబడిన పోలిషు నాయకులను విడుదల చేయవలెననీ, వీరిని కూడా చేర్చి పోలిషు ప్రభుత్వాన్ని పునర్నిర్మాణం చేయవలెనని, బ్రిటను అమెరికా ప్రభుత్వాలు పట్టుబట్టినవి. రష్యా ఇందుకు ససేమిరా అన్నది. పోలెండు విషయంలో బ్రిటను, అమెరికా లీ ధోరణి అవలంబించేట్లయితే పోలెండును గూర్చిన సంప్రదింపు లిటుపైన జరగటం నిష్ప్రయోజనమనిస్టాలిను ప్రకటించినట్లు న్యూస్ క్రానికల్ పత్రిక వ్రాస్తున్నది. బ్రిటిషు వారు ఓపికపట్టి, రష్యాతో ఎంతదూరం సమాధానపడ జొచ్చినా, రష్యా మాత్రం మరింత గుణ్జి మెక్కుతూనే వున్నదనీ, పరిస్థితులు ఇట్లాగే వుండేపక్షంలో బ్రిటిషు వారు తన విధానాన్ని గురించి పునరాలోచన చేయవలసి వుంటుందని బ్రిటిషు 'ఎకానమిస్టు' పత్రిక వ్రాస్తున్నది.

దీనికి తోడు, వలసరాజ్యాలు, మేండేటరీలు, ట్రస్టీషిప్పులు, డిపెండెన్సీలను గురించి పెద్ద రాజ్యాలవారికి తలలు కూడలేదు. మేండేటరీ అధికారం చలాయించే ప్రభుత్వం తనంతట తాను అధికారం వదులుకునేట్టయితే తప్ప, జాతి సమితి కింద నెలకొల్పబడిన మేండేటరీ ప్రభుత్వాలు యథాపూర్వంగా సాగిపోవలెనని బ్రిటిషు అధినివేశ కార్యదర్శి క్రాన్‌బోరన్ ప్రభువు ప్రకటించినాడు.

ఈ మేండేటరీ ప్రభుత్వాల పరిపాలనను గురించి అప్పుడప్పుడు నివేదికలను ప్రచురించవచ్చునే గాని, ప్రపంచభద్రతా సంఘం వారికి వ్యక్తిగతం తనిఖీ, పరిశీలనాధికారాలు వుండరాదనీ, పాలిత ప్రజల స్వపరిపాలనార్హతను నిర్ణయించే అధికారంగానీ, ధర్మకర్తల మార్పును సూచించే అధికారం గానీ భద్రతాసంఘం వారికి వుండరాదని క్రాన్‌బోరను ప్రభువుగా రన్నారు. మేండేటరీ ప్రభుత్వాలు భద్రతా సంఘం వారికి బాధ్యులై వుండవలెనని అమెరికా వారభిప్రాయపడుతున్నారు. బ్రిటిషు సామ్రాజ్యంలోనే కెనడా, ఆస్ట్రేలియాలు బ్రిటిషు ప్రభుత్వ విధానంతో ఏకీభవించినట్లు కనుపించదు. వలసరాజ్య పరిపాలనా విషయంలో బ్రిటను, అమెరికాల పద్ధతులను రష్యా ఆమోదించటం లేదని నిన్నటిదినం రష్యా ప్రతినిధులు సూచించిన సవరణలనుబట్టి స్పష్టమైంది. రష్యావారి సవరణలు ఆమోదించబడే యెడల వలస రాజ్యపరిపాలనా విధానంలో గొప్ప మార్పులు రాక తప్పదు. భద్రతా సమావేశంలో సభ్యత్వం కలిగిన ప్రధాన రాజ్యాల కన్నిటికీ వలసరాజ్య పరిపాలనపై పరిశీలనాధికారం వుంటుందే గాని, 'ఈదేశాలను మేము గుత్తకు పుచ్చుకొన్నాము. మీకు వీటి జోలి అక్కరలేదు.' అని చెప్పటానికిక వీలుండదు- రష్యను సూచనలను అమెరికావారుగాని, బ్రిటిషువారుగాని ఎంతవరకు ఆమోదిస్తారో చెప్పలేము. పాశ్చాత్య జాతుల నింతవరకు 'యుద్ధరంగంలోకి లాగినవీ వలస రాజ్యసమస్యలే. ఈ సమస్యలు పరిష్కారం కానంతవరకు యుద్ధాలకు అంతంలేదు. ప్రపంచానికి శాంతిలేదు.

ఇండియావిషయమై, సోవియటు మంత్రి మాలటాఫ్‌గారాడిన మాటలుతప్ప, బ్రిటిషువారుకాని, అమెరికనులుగాని సభలో ప్రసంగించలేదు. చట్టం ప్రకారం ఇండియా వలసరాజ్యంకాదు. ధర్మకర్తృత్వంకింద పాలించబడటం లేదు. మేండేటరీ ప్రభుత్వమూ కాదు. స్వతంత్రదేశమూ కాదు. ఈ నాలుగింటిలో ఏ తెగకూ చెందక పోవటంచేత ఇండియా విషయం సభలో చర్చకు రావీలులేదు. మాలటాఫ్‌గారు చేసిన విమర్శకు సభలో సమాధాన మీయక మౌనం వహించినప్పటికీ, బయట పత్రికా ప్రతినిధుల సమక్షంలో మాత్రం బ్రిటిషు మంత్రి ఆంథోని ఈడెనుగారు ఇండియానుగురించి తమ విధానాన్ని సమర్థించుకో జూచారు. భారతరాజకీయ పక్షాలన్నిటి చేతా నిరాకరించబడిన క్రిప్సు ప్రతిపాదనలను పునశ్చరణ చెయ్యడంవల్లగానీ, భారతీయులను జపానుపక్షపాతులని ఎత్తిపొడవటంవల్ల గాని ఈషన్మాత్రమైనా లాభముండదు. నియంతలదౌష్ట్యాలకు బ్రిటిషురాజ్యాంగ వేత్తలు కంఠస్థ పెరవక పూర్వమే భారత జాతీయవాదులు నాజీ, ఫాసిస్టు దురాక్రమణలను తీవ్రంగా ఖండించినారు. భారత దేశానికి సంపూర్ణస్వాతంత్ర్యాన్ని అభిలషించే భారతీయులు జపాను ఆధిపత్యాన్ని కోరారనడంకంటె అభూతకల్పన వుండదు. వలస రాజ్య సమస్యనూ, ముఖ్యంగా 40 కోట్ల జనాభా కలిగిన భారత సమస్యనూ పరిష్కరించందే ప్రపంచశాంతి సభ లెన్ని జరిగినా ప్రయోజనం వుండదు.

అంతర్జాతీయ రాజకీయాలు

రష్యాకు అరువుకవుల సప్లయి చేయుదా?

మా ప్రత్యేక అంతర్జాతీయ విలేఖరి

తప్పటడుగు జర్మనులు చివరకు లొంగిపోయారు. అడ్మిరల్ డోనిజ్ జర్మనీ తరఫున అట్టి లొంగుబాటుకు సిద్ధమయి వున్నట్లు మిత్రనాయకులకు కొన్ని రోజుల క్రితమే తెలియజేసివుండెను. కాని జర్మను సైన్యాలమీద అతనిఆజ్ఞ చెల్లుతుందో చెల్లదో రూఢిచేసుకోవటం నిమిత్తం, అతనుచేసిన ప్రతిపాదన మూడు నాలుగు రోజులు మిత్రనాయకులు పరిశీలించవలసి వచ్చింది. మొత్తంమీద అన్ని రంగములలోనూవున్న సర్వ జర్మనుబలములూ అగ్రరాజ్యత్రయానికి లొంగిపోయినట్లే లెక్క. నిన్న మొన్న చివరకు స్లావో కియా లో మాత్రం, ప్రాంతికసేనాని, గ్రొత్తజర్మను ప్యూరరు ఆజ్ఞ నుల్లంఘించి రష్యనులమీద యుద్ధంసాగించాడు. ఆక్లోలంకూడా నేటికి ఆగిపోతున్నట్లున్నూ అప్పటి జర్మనుసైన్యంకూడా రష్యనులకు చేతిక్కినట్లు తెలుస్తున్నది. ఇక్కడా అక్కడా జరిగే చిన్నచిన్న నిరోధాలు తప్ప. తక్కిన మిత్రదేశాలకు లొంగడం కన్న, రష్యాకు లొంగడం ప్రత్యేకము జర్మను యుద్ధనాయకులకు దుర్భరావమానకరంగా వుండివుందనీ స్పష్టము. అయితే నేమి, వేరేదారిలేక అదికూడా అంగీకరించవలసి వచ్చింది. ఇంకా ప్రస్తుతం, మిత్రదేశాల అనుమతి క్రింద ఎడ్మిరల్ డోనిజ్ కొద్దిగానో, గొప్పగానో, జర్మనీలో అధికారం చలాయిస్తున్నట్లు కొన్ని సూచనలు కనిపిస్తున్నా యనిన్నీ, అట్టి అధికారం నిర్నిబంధపు లొంగుబాటు పద్ధతికి వ్యతిరేక మనిన్నీ, కొన్ని వర్గాలలో విమర్శ బయలుదేరింది. ఈ విమర్శ అపమాన్య దృష్టి జనితము. ఎందుకంటే, ఇక్కడా అక్కడావున్న జర్మను నావికాదళము పూర్తిగా మిత్రులకు వైవసం కాలేదు. అదీకాక, స్లావోకియాలో నిరోధం పూర్తిగా అంతరించలేదు. ఈ పరిస్థితులలో, వారిదేశ నాయకుల వుత్తరువు పరిపాలిస్తున్నామనే నమ్మకంక్రింద, చెదరివున్న జర్మను సైనిక నావికాబలాలవారు లొంగిపోవడం, సులభం అవుతుంది. అందుకే మిత్రులు, డోనిడ్జ్‌ని పదభ్రష్టుని చెయ్యకపోవుట; జర్మను యుద్ధనాయకులను ఇంకా సగౌరవంగా చూస్తూవుండటమును. గత యుద్ధానంతరం, జర్మను నావికాబలం మిత్రులకు స్వాధీనం అయినట్లేవుండి, తమంతట తామే నావలను ధ్వంసం చేయుటచేత చిన్నచిన్న అనిష్టసంగతం కాక పోయింది. అట్టి ప్రమాదం ఇప్పుడు కూడా సంభవించకుండా కొన్ని కట్టుబాటులు అవసరం. హిట్లరు పరలోకగతుడయ్యాడా లేదా అనే సందేహం ఆంశేరించి, అత జీవింగా చనిపోయి వుంటాడనే ప్రశ్నకు దారితీసింది. మూడు నాలుగురకాల సమాధానాలు చెప్పబడుతున్నాయి. లోకవృష్టిలో హిట్లరు పోయాడా లేదా అనే ప్రశ్నకన్న, ఏవిధంగా పోయివుంటాడనే విమర్శకన్న, హిట్లరిజం నామరూపాలు లేకుండా నిశ్శేషం అయిందా లేదా అనేదే విశేషంగా ముఖ్యమైన ప్రశ్న. హిట్లరు యొక్క ఆర్థిక రాజకీయ, జాతిగత సిద్ధాంతాలు, ప్రస్తుతం నాశనం కావడమే కాకుండా, అవి పునర్జన్మ ఎత్తే స్థితిగతులు తిరిగి సంభవించకుండా చేసే బాధ్యత, తమమీద వున్నదని విజయం పొందిన వారు గ్రహించవలసి వుంటుంది. లేకుంటే, తెగిపోయిన తోకమాత్రం చేతిక్కి, ప్రజాకంటకమయిన వ్యాఘ్రం ఇంకా విచ్చలవిడిగా వున్నట్లు పరిణమిస్తుంది. అరెస్టు చేయబడిన పోలిషు దేశభక్తుల సంపర్కంలో తటస్థించిన అంతర్జాతీయ ప్రతిష్టంభన ఇంకా ఏమీ పరిష్కారం కాలేదు. శాన్ ఫ్రాన్సిస్కో నుండి వెళ్లిపోయేముందు మాలటోవ్, అమెరికా బ్రిటనులకు వారి విషయమై సంతృప్తికరమైన సమాధానమేమీ చెప్పివుండలేదు. ట్రూమన్ అస్వస్థుడూ, చెర్చిలూ, ఈ విషయంలో స్వయంగా కలుగజేసుకొని పరిష్కారస్థితికోసం స్టాలిన్‌కి సందేశాలు పంపించినట్లు తెలియవచ్చింది. కాని, వదంతులమినహా, ఆ సందేశాలకు సమాధానం వచ్చినట్లు తెలియడంలేదు. ఇది ఇట్లుండగా లుబ్లిన్ ప్రభుత్వముతో రష్యా చేసుకొన్న ఇరువది సంవత్సరముల కాలపరిమితి గల సంధి, పోలిషువారిచే స్థిరపరచ బడిందని మాస్కో రేడియో వార్త వచ్చింది. స్వలాభానుగుణ్యమైన ఏర్పాటులన్నీ, ఇప్పటి లుబ్లిను ప్రభుత్వంలో చేసుకొన్న తరువాత పాత్రమే యాల్టా నిర్ణయబద్ధమైన ప్రభుత్వాన్ని సృష్టించేటందుకు రష్యా ఒప్పుకుంటుందేమో! సోవియట్ ఆక్రమిత ప్రాచ్యయూరపు ప్రాంతాలలో మిత్రదేశములవారికి ఆగమ నిర్గమాలు ఇప్పుడు కూడా భారీగా లేవట్లు సణుగులు వినిపిస్తున్నాయి. ఇది ఇట్లుండగా, రష్యా, పసిఫిక్ రంగంలో దిగుతుందా అని కొన్ని వర్గాలవారు ప్రశ్నిస్తున్నారు. ఇంగ్లండులోనూ, అమెరికాలోనూ మోలటోవ్ స్పష్టంచేసినట్లు, జపాను దురాక్రమణవిధానము, రష్యా తూర్పు సరిహద్దులకు ప్రమాదదాయకమే; కాబట్టి జపానుయొక్క పరాజయము రష్యాకు నిస్సందేహముగా అభిమతమే. కానీ, విముక్త యూరపురాజ్యాలు ఆర్థికంగానూ, రాజకీయంగానూ తనకు తృప్తికరమయ్యే పద్ధతులలో కుదుటపడేవరకూ, ఇంకొక యుద్ధకార్యనిర్వహణ బాధ్యత రష్యా పూనుకొంటుందని అనుకోటానికి వీలులేదు. అంతేకాక, జపాను రష్యాల మధ్యవున్న సంధిగడువు ఇంకా దాటలేదు; దాని పరిమితి తిరిగి పొడిగించబడదని రష్యావారు జపానుకు తెలియజేసివున్నా, కానీ, రష్యా, జపానుపై యుద్ధం ప్రకటించకపోతే అమెరికను అరువుకవులు విధానకు ఇకముందు అమలు జరపదేమో నని సందేహం స్ఫురింప జేసేవార్త ఒకటి వచ్చినది. యుద్ధకాలానికే నియమింపబడిన ఆ విధానము, యుద్ధాంతముతో ముగించినా కానీ, వేరే ప్రత్యేకకారణాలు వుంటే తప్ప, ఇంకొక విధానం క్రింద పరిణమించవచ్చును కాని, అవసరమైన ఆర్థిక సహాయము, వస్తుసామగ్రి సహాయము, రష్యాకు అమెరికా చేయుట మానగలదని అనుకొనకూడదు.

శాన్ ఫ్రాన్సిస్కో సమావేశం సందర్భంలో, డంబర్టను ఓక్సు ప్రతిపాదనల ప్రకారము అమలులోకి రాగల భద్రతా సంఘముయొక్క అధికార ప్రాతినిధ్య విషయములలో, చిన్న చిన్న భేదాభిప్రాయాలు కన్పిస్తున్నాయి. అంతేకాకుండా, శత్రువినుక్త అగ్నినేశ నూంజేటెడ్ ప్రాంతాల భావి రాజకీయ స్థితిగతులను గురించి బ్రిటనుకూ, అమెరికాకూ, రష్యాకూ, కొంత గాఢమైన, భిన్నమతాలే వున్నట్లు స్పష్టము. స్వదేశరక్షకు కీలకస్థానాలుగావున్న కొన్ని ద్వీపాలు, కేవలం, తమ పరిపాలనకిందనే వుండాలని అమెరికనుల ప్రతిపాదన. అన్ని ప్రాంతాలున్నూ, సమానంగా, అంతర్జాతీయ రాజకీయ ధర్మకర్తృత్వం క్రింద వుండవలసినదని బ్రిటను అభిప్రాయంగా కనుపిస్తున్నది. సర్వసరాధీన ప్రాంతాలకూ అంతిమ స్వాతంత్ర్యం లక్ష్యంగా వుండాలనిన్నీ, ఆ ప్రాంతాలన్నీ ప్రపంచ భద్రతా సంస్థ స్వాధీనంలో వుండాలనిన్నీ ఆ ఆశయం ఇప్పుడే ప్రణాళికా పీఠికలో నిర్వచించాలనిన్నీ రష్యా కోరుతున్నట్లు తెలుస్తున్నది. సకల యుద్ధానంతర సమస్యలూ, అందులో ముఖ్యంగా, పోలిష్ సమస్య చర్చించేటందుకు, అగ్రరాజ్యత్రయ నాయకులు, లండనులో, తిరిగి సమావేశం కాగలరని తెలియుచున్నది. స్వయంగా, చెర్చిలూ, ట్రూమనూ, స్టాలినూ, ఒకరినొకరు కలుసుకొని సంప్రదించితేకాని తేలని విషమ విషయాలు, అందుమూలంగా, సమాధానం కాగలవని ఆశ పొడకట్టుచున్నది. అగ్రరాజ్యత్రయాలలో సమగ్ర సామరస్యభావం, త్వరలో ఏర్పాటు పొందకపోతే, జపానుపై జరిగే యుద్ధంలో సత్వర విజయసిద్ధి లభింపదని "ఎకనమిస్టు" అనే ఇంగ్లీషు పత్రిక స్పష్టంగా సూచించింది. జపాను నానా యుద్ధరంగాలలోనూ మిత్రబలాలచేత భాగా దెబ్బలు తింటున్నది. యూజునెల్లు చివరికోకనుండే రష్యాద్వారా జపాను సంధి ప్రతిపాదనలు చేసిందని "సండేటైమ్సు" ప్రత్యేక విలేఖరి బయలుపెట్టాడు. మంచూకో, ఫార్మోసాలను మాత్రమే తాను వుంచుకుని తన సైనిక నావికా విమానిక బలాలు మిత్రమండలివారికి స్వాధీనము చేస్తామని వారు చెప్పిరట. జవాబైనా చెప్పకుండా మిత్రమండలివారు ఆ ప్రతిపాదనలను నిరసించిరని తెలియుచున్నది.

మాంజితే రంగూను మార్గంలోనూ, ప్రోమ్ రంగూను మార్గంలోనూ జపాను సైన్యములు సరంనాశనం చేయబడ్డాయి. ఐరావతీనదికి, తూర్పుపశ్చిమభాగాలలోవున్న జపానీయ సైనికవిభాగాలు క్రమక్రమంగా విచ్ఛిన్నంపబడును న్నాయి. ప్రోమునకు దక్షిణంగా ఇండియన్ సేనలు పురోగమనం సాగిస్తున్నాయి. దక్షిణ ఓకినావాలో యుద్ధరంగం పొడుసునా, ఒకలక్ష అమెరికను జపానుసైన్యాలు తీవ్రయుద్ధం సాగిస్తున్నట్లు తెలుస్తుంది యూరపుయుద్ధంలో వచ్చిన తైనిదలన మిత్రబలాలు, సామగ్రి పసిఫిక్‌రంగంలో త్వరగా కేంద్రీకరింపబడే సూచనలు కన్పిస్తున్నాయి.

భారత రాజకీయాలు

(2వ పేజీ తరువాయి)

క్రిప్సు రాయబారం

1942 మార్చి 11న బ్రిటిషు ప్రధాని చర్చిలు భారతదేశ విషయంలో ప్రకటన చేస్తూ సర్ స్టాఫర్డు క్రిప్సును భారత దేశానికి పంపెను. సర్ క్రిప్సు మార్చి 23న ఢిల్లీ చేరెను. ఆయన సూచనలు 29న ప్రకటింపబడెను. ఏప్రిల్ 25 నుంచే రాయబారములు ఆరంభమై ఏప్రిల్ 10 సమాప్తమైనవి. ఈయన సూచనలను కాంగ్రెసు తిరస్కరించెను. లీగు, హిందూమహాసభలు కూడా తిరస్కరించెను. ఏప్రిల్‌లో శ్రీ రాజగోపాలాచారి మరికొందరు మద్రాసు శాసనసభ్యులు సమావేశమై లీగు విభజన ప్రయత్నమును అంగీకరించవలసిందని కాంగ్రెసుకు సిఫారసుచేసిరి. అ. భా. కాం. సంఘం ఏప్రిల్ 29 నుంచి మే 2 దాకా అలహాబాదులో సమావేశమై తిరిగి గాంధిజీ నాయకత్వమును అపేక్షించెను. బ్రిటను తన అధికారమును వదలుకొనవలెనని భారత ఐక్యమును చెడగూడదని తీర్మానించెను. దౌర్జన్యరాహిత్యపద్ధతి మీదనే దండయాత్ర నెదుర్కొనవలసిందని నాటినెల్లి సహకారమూ ఇవ్వకూడదనీ ప్రజలకు ప్రబోధించెను. జులై 15న రాజగోపాలాచారిగారు తమ అసెంబ్లీ సభ్యత్వమునకు రాజీనామా నిచ్చిరి.

క్విట్ ఇండియా

ఆతరువాత గాంధిజీ హరిజనపత్రికలో క్విట్ ఇండియా తీర్మానము ఆమోదించిన ఆగస్టుతీర్మానమునకు ప్రాతిపదిక అయిన వ్యాసాలను వ్రాయడం ప్రారంభించాడు. సర్వప్రపంచములో బ్రిటిషువారందరూ భారత దేశం వదలిపోవాలని చెప్పినప్పటికీ ఆ తరువాత జపానుమీద యుద్ధమునకు, సైనిక సహాయం చేయడానికీ, మిత్రమండలి సైన్యం ఉండవచ్చునని సవరించుకొనూ తెలిపెను. జులై 6వ వార్ధాలో కాంగ్రెసు కార్యవర్గం సమావేశం అయింది. గాంధిజీ కూడా సమావేశమునకు హాజరాయెను. విదేశపరిపాలన స్వతస్సిద్ధముగా చెడ్డది అనుటేకాక పరతంత్రమైన భారతదేశము స్వరక్షణ విషయములోను, మానవకోటికి పీడిస్తున్న ఈ యుద్ధగతిని మార్పించుటలోనూ శక్తివంతమైన పాత్రను వహించలేదు. కాబట్టి భారతదేశంలో బ్రిటిషుపరిపాలన వెంటనే అంతరించవలెను. విదేశపరిపాలన అంతమొందినప్పుడే అల్పసంఖ్యాక సమస్య సవ్యముగా పరిష్కారము కాగలదు. అని తీర్మానములో తెలియజేసెను. బ్రిటిషు రాజ్య ఉపసంహారణ జరిగినపిమ్మట అన్ని పక్షముల ప్రతినిధులు సమావేశమై ప్రజాప్రతినిధుల ఏకాంగ్లీని నిర్మించి తద్వారా అందరికీ సమ్మతమైన రాజ్యాంగనిర్మాణము జరుపుటకు ఏర్పాట్లు జరుగును. దండయాత్రనిరోధమునకు బ్రిటన్ భారతదేశములు సమానమిత్రులుగా వ్యవహరించెదరు. ఇది తీర్మాన తాత్పర్యం.

ఒకవేళ ఈ బ్రిటిషు ప్రభుత్వము కాంగ్రెసుచేసిన ఈ విజ్ఞప్తిని తోసిపుచ్చిన తమహక్కు స్వాతంత్ర్యములను రక్షించుకొనుటకు కాంగ్రెసు 1920 నుండి దౌర్జన్యరాహిత్యమును అవలంబించి తద్వారా ఇప్పటివరకూ కూర్చుకొనిన శక్తినంతనూ వినియోగించవలసివచ్చును. ఆ పోరాటమునకు గాంధిజీ నాయకులు కాకతప్పదు. ఈపద్ధతి మీదనే ఆగస్టు 5 వ తే ది బొంబాయిలో కాంగ్రెసు సంఘం ఆమోదమునకు తీర్మానమును తయారుచేసెను. విదేశ కోరిక లను మన్నించిన సంయుక్త రాష్ట్రములకు చైనా ఆయుధ, అహింసా బలములను రెండింటిని కూడా వినియోగించి ప్రపంచ ఫెడరేషన్ కాంతికాపాడుటకు స్వతంత్ర రాజ్యసమాఖ్యలో భారతదేశము చేరుదని కూడా చెప్పి చేరెను. ఈతీర్మానము ఆగస్టు 7వ అ. భా. కాం. సంఘ సమావేశమునకు సమర్పించిరి. ఈసమావేశమునకు 250 మంది సభ్యులు వచ్చిరి. 2 రోజులు చర్చ జరిగి అనేక సవరణలు తోసివేయబడి తీర్మానము ఆమోదింపబడెను. 13 మాత్రము వ్యతిరేకముగా వోటుచేసిరి. గాంధిజీ బ్రహ్మాండమైన తన ఉపన్యాసములో తను గుణుసుపటేకంకొ బ్రిటనుకు ఏదన్నా సర్వ్వేసున్నా లివని రాజప్రతినిధితో గౌరవప్రదమైన రాజీకి రాయబారములు సాగింపను న్నానని చెప్పెను.

తీర్మానము ఆమోదింపబడిన కొన్నిగంటలలో గాంధిజీ, పలువురు నాయకులు అరెస్టు చేయబడి ఎక్కడికో తీసుకొని పోబడిరి. ఆ పిమ్మట దేశములో అల్లరులు ప్రారంభమైనవి. ప్రభుత్వము కనివిని ఎరుగని నిర్బంధ విధానము అమలుజరిపినది. వార్తాపత్రికలు అనేక నిబంధనలకు లోనైనవి. ప్రజలను పోలీసు మిలిటరీ వారు పెట్టిన బాధలతో దేశము నిండిపోయినది. కొంతమందిచేత వీధులు తుడిపించినట్లు బొంబాయి పత్రికల్లో ప్రకటింపబడెను. పోలీసు అత్యాచారములను గురించి కనుగొనుటకు కమిటీని నియమించవలసినదని శ్రీ కె. సి. నియోగిగారు కేంద్రశాసన సభలలో పోరిరి. ఒకజిల్లా నేషనల్ వార్ ఫ్రంటు నాయకుడు, ఈ విధముగా తెలిపియుండెనట. "గ్రామాలలో పోలీసు సైనికులూ విచ్చలవిడిగా ప్రవర్తించారు. అరెస్టుచేస్తామని దబ్బు సంపాదించి గ్రామాలు తగలబెట్టారని, ఆస్తిపాస్తులను నాశనం చేసిరని పోలీసు సైనికులు పెట్టిన బాధలనుగురించి నాకు సమాచారములు తెలిసినవి."

విమానంనుంచి మూకలమీద మెషిన్ గనులు ప్రయోగించినట్లు భారతసేనాధిపతి కౌన్సిల్ ఆఫ్ స్టేట్‌లో ఒప్పుకొన్నాడు. పోలీసు కాల్పులవలన 658 మంది మరణించినట్లూ 850 మంది గాయపడినట్లు హోంమెంబరు అసెంబ్లీలో అంగీకరించెను. మిలటరీవారు కూడా అనేక పర్యాయములు కాల్పవలసివచ్చినట్లు, ఆవిధంగా 318 చనిపోయినట్లు 153 మంది గాయపడినట్లు, మిలటరీవారిలో గాయపడినవారు 7 చనిపోయినవారు 11 నరు.

చిమూరు గ్రామంలో జరిగిన ఉదంతం అధికారులకు ఎంతవరకు ఇల్లిందీ వ్యక్తపరుస్తోంది. 'మాబ్‌ఫ్యూరీ' మూలంగా 4 గురు అధికారులు మరణించారు. ఆ జరిగిన 3 రోజులకు బ్రిటిషు భారతసేనలను కొన్నింటిని అక్కడ ఉంచారు. స్త్రీలకు మానభంగం, ఆస్తులను దోచటం, సమగొట్టడం మొదలయిన అత్యాచారాలు జరిగిన వని కొంతమంది స్త్రీలు తయారుచేసిన నివేదిక తెలిపినది.

ప్రభుత్వం దీనికి రంగులు పూయాలని చూచింది. ప్రొఫెసరు భన్సాలీగారు నిష్పక్షపాత విచారణ జరగాలని కోరారు. ఢిల్లీలో అనేకసారిలో, మద్రాసులనిపోతే అరెస్టునొయ్యగా ఉపవాసం ప్రారంభించాడు. సేవాగ్రాంలో పీరనిపదలి విడుదల చేశారు. ఐనా ఆయన భారతస్త్రీల గౌరవం నిలపటంకోసం ప్రాయోపవేశంచేయ నిశ్చయించాడు. 62 రోజులు ఆయన ఉపవాసంసాగి పెద్దగగ్గోలు పుట్టింది. ఆయన్ని గురించిన వార్తలు ప్రకటనలను ప్రభుత్వం నిషేధించగా అఖిలభారత పత్రికా సంపాదకుల సంఘం హార్తాళ్ చేసి ప్రభుత్వ వార్తల ప్రకటనను మానివేసింది. దాంతో ప్రభుత్వం తిరిగి వచ్చింది. భన్సాలీ జీవితం రక్షించబడింది.

1942 అక్టోబరు 60229 అరెస్టు కాబడినారు. డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సు కింద 18000 మంది డిటైన్ కాబడిరి. పోలీసు కాల్పులవల్ల 940 మంది మరణించారు. పోలీసుకాల్పులవల్ల సైతేనేమి మిలిటరీ కాల్పులవల్లనైతేనేమి. 1610 మంది గాయపడ్డారు. 60 చోట్ల మిలటరీవారు రావలసివచ్చిందని 538 పర్యాయాలు పోలీసులు కాల్చవలసివచ్చిందని 5 పర్యాయాలు ప్రజలను విమానాలసహాయంతో చెదరగొట్టవలసివచ్చిందని హోంమెంబరు అసెంబ్లీలో తెలిపాడు. సెప్టెంబరు 10న చర్చిలుగారు మాట్లాడుతూ, ఇంతకుముందు ఎప్పటికంటేకూడా తెల్లసోల్జర్లసంఖ్య భారతదేశంలో ఎక్కువగా ఉందని చెప్పాడు. ఈ ప్రకటనను అన్ని పక్షములవారూ గర్హించిరి. సింధుప్రధాని అల్లాబక్షు తన గౌరవబిరుదును వదలివేసెను. దానితో ఆయన బర్తరఫ్ కాబడెను. శ్యామప్రసాద ముఖర్జీ మంత్రిపదవికి రాజీనామా నిచ్చెను. గాంధిజీతో ఇంటర్‌వ్యూ కోరిన వారికి అనుమతి ఇవ్వబడలేదు. ఆయనను గురించినవార్త తెలిసేలేదు.

గాంధిజీ ఉపవాసం

ఇలా ఉండగా 1943 ఫిబ్రవరి 11న గాంధిజీపిలుపును పెరాడు. 21 రోజులు ఉపవాసంచేయ నిశ్చయించానని తెలిపాడు. తననుగురించి తనమీదా, కాంగ్రెసుమీదా వేసిన నిందల విషయమై ప్రభుత్వంతోనూ రాజప్రతినిధితోనూ ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుతూనే ఉన్నాను. ప్రభుత్వము తొందరపడి ఈ పనిచేసి తీసుకువచ్చిందని, తాను వైస్రాయికి వ్రాసిగాని కొన్ని క్రమం తెలపెట్టు లేదని రాజప్రతినిధికి వ్రాసిన ఉత్తరంలో తెలిపెను. కాంగ్రెస్ అప్పటికి కూడా అహింసా సిద్ధాంతమునే అంటి పెట్టుకొన్నది. ప్రజల దౌర్జన్యలను గర్హించుటకు ప్రభుత్వం చర్యలను కూడా గర్హించవలసి ఉన్నది. నా సహనశక్తి నశించిపోతున్నదనీ అంతుకల్ల సత్యాగ్రహి ఐన తాను ఉపవసించి "క్రూసిఫైడ్ ది ఫ్లెష్" చేసుకొంటానని చెప్పెను. "నేను పెంపెట్టిన ఈ తపసూపుపరీక్షను తప్పించుకొనుటకు వీరు మార్గంలేకుండా చేసినారు. నేను గనుక ఈ పరీక్షను నిలువ లేకపోతే, నా అంతస్సుద్ధితో సంపూర్ణమైన విశ్వాసంతోనే ఆ పరమాత్మ సాన్నిధ్యానికి పోతాను. ప్రపంచంలోబలపడమైన ప్రభుత్వ ప్రతినిధులైన మిమ్ములను, మానవకోటికి తన దేశము సహా విపత్కిషై సేవచేయ ప్రయత్నించిన నన్ను ముందు తరములవారు దీనిద్వారా తలపోసెదరు.

ఉపవాసంచేసిన మ్మావ్వ విడుదలచేసెద మన్న ప్రభుత్వ సూచనను గాంధిజీ తిరస్కరించెను. ఆవిధముగా ఆయన ఉపవాసము ప్రారంభం అయినది. ఒక సమయంలో డాక్టర్లుకూడా ఆశవదులుకొన్నారు. రాజప్రతినిధి కార్యవర్గసభ్యులు ముగ్గురు గాంధిజీని వదలాలని పట్టుపట్టిరి. ప్రభుత్వం అంగీకరించనందువల్ల వారు రాజీనామా ఇచ్చిరి. గాంధిజీ తన అగ్ని పరీక్షను తరించాడు. అంతకితో ఆగాఖాను భవనము సందేమి జరుగుచున్నదీ తెలియకుండ ప్రభుత్వము కప్పివేసినది.

ఈలోపుగా ముస్లింలీగువారు ఆగస్టు తీర్మానాన్ని గర్హిస్తూనచ్చిరి. ముస్లింలకు స్వయం నిర్ణయ సూత్రము ఉండవలెను. తమషరతులను గనుక అంగీకరించిన తాత్కాలిక ప్రభుత్వ నిర్మాణమునకుసాయపడెదమనిరి. 1942 శీతకాలంలో రాజగోపాలచారిగారు జిన్నాగారితో సంప్రదించి వాటి విషయమై గాంధిజీ అభిప్రాయము తెలుసుకొనుటకు వారిని చూడ వైస్రాయి అనుమతినికోరెను. కాని, అనుమతి నిరాకరింపబడెను. రాజప్రతినిధి లిన్‌లిత్‌గో ప్రభువు కలకత్తా అసోసియేటెడ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్సులో 1942 డిసెంబరులో ప్రసంగించుచూ, భారత ఐక్య ఆవశ్యకమును గురించి నొక్కి చెప్పిరి.

1943 వేసవిలో ముస్లింలీగు మహాసభ జరిగెను. అపుడు గాంధిజీ వైస్రాయికి వ్రాసిన ప్రయోజనం ఏమిటనీ, అట్లాంటి ఉత్తరము వ్రాసిన ప్రభుత్వం ఆపదేదని జిన్నాగారనిరి. ఆ ప్రకారం గాంధిజీ జిన్నాగారికి ఉత్తరంవ్రాసెను. గవర్నమెంటు దాన్ని పంపలేదు. ఐతే, తాను కోరినఉత్తరం అలాంటిది కాదని, ఈ ఉత్తరంద్వారా తమకూ ప్రభుత్వానికీ సంఘర్షణ తీసుకొనిరా గాంధీ ప్రయత్నించాడనీ ఆగస్టుతీర్మానము విరమించుకోవలెననీ జిన్నా తెలిపెను. దీనివల్ల జిన్నాగారికి ప్రాతికూల్యము హెచ్చినది.

గాంధిజీ ఉపవాసానంతరము కొంతమంది మితవాదనాయకులు దేశాయి, రాజగోపాలాచార్యులగార్ల సంతకాలతో గాంధిజీని విడుదల చేయాలని విజ్ఞప్తి కావింపబడింది. సప్రూ మొదలయినవారు గాంధిజీని చూడవలదని కోరికను వైస్రాయి తిరస్కరించెను. లార్డ్ లిన్‌లిత్‌గో పోయి లార్డు వేవెల్ రాజప్రతినిధి పదవిని స్వీకరించెను.

1944లో స్వాతంత్ర్య దినోత్సవసందర్భమున సరోజినీదేవి ఒక ప్రకటన గావించెను. దానిని ప్రభుత్వంవారు నిషేధించలేదు. ఆతరువాత ఆమె ఇచ్చిన స్టేటుమెంటును ప్రభుత్వ అభ్యంతరం ఉన్నప్పటికీ పత్రికలు ప్రకటించెను. గాంధీజీగాని కాంగ్రెసు నేతలు గాని జపానుకు ఎప్పుడు అనుకూలురు కారని ఆమె తెలిపి ఉండినది. ఆ తరువాత ఏ విధమైన బహిరంగప్రకటనా చెయ్యకూడదని ప్రభుత్వంవారు ఆజ్ఞాపించిరి. గాంధీజీని సుంచి బయట వారికి కేమీ తెలియుటలేదు. ప్రెసిడెంటు రూజ్‌వెల్టు రాయబారి ఐన విలియం ఫిలిప్స్ గాంధిజీని చూడగోరగా ప్రభుత్వం వీలులేదనెను. 1944 ఫిబ్రవరిలో కస్తూరిబా మరణవార్తను దేశము వినవలసి వచ్చెను. గాంధిజీ ఈ సందర్భములో ప్రభుత్వమునకు వ్రాసిన ఉత్తరమునుచూచిన ప్రభుత్వం మానవత్వానికంటె నిబంధనలకే ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇచ్చినట్లు వ్యక్తము కాగలదు. రాజప్రతినిధి వేవెల్ ప్రభువు నిర్వచించిన భారత ఐక్యము జిన్నాగారికి కోపకారణ మయ్యెను. బ్రిటీషువారు తమ అధిపత్యమును నిలుపుకొనుటకు ఈ యుక్తిని పన్నిరని ఆయన అనెను.

సర్ సికందర్ ఖాను మరణానంతరము పంజాబులో సంపూర్ణమైన లీగు మంత్రివర్గమును స్థాపించ ప్రయత్నించారు. కాని ఆప్రయత్నము సాగలేదు. సికందర్ కుమారుడు షౌకత్ హయత్ ఖాన్ మంత్రి పదవినుండి బర్తరఫ్ చేయబడెను.

గాంధిజీ విడుదల

1944 మే 6న ఆరోగ్యకారణముగా గాంధిజీ విడుదల అయినాడు. వెంటనే ఆయన ఏవిధమైన ప్రకటనా చేయక ప్రభుత్వంవారు ఆగస్టు అల్లరుల సందర్భమున కాంగ్రెసు బాధ్యతలను గురించి చెప్పుతూ ప్రకటించిన పుస్తకమును విమర్శించుచూ రాజప్రతినిధి వ్రాసిన ఉత్తరముల విషయమై పెద్ద అభిప్రాయమును తెలిసికొనుటకు ప్రయత్నించెను. తర్వాత పంచగనికి ఆరోగ్యముకొరకు వెళ్లెను.

(మిగత రేపు ప్రకటించబడును)

యూరప్ యుద్ధకాలంలో భారతరాజకీయాలు

1939-45 సింహావలోకనము

1945 సం॥ మే 7 వ తేదీన జర్మనీ మిత్రమండలికి లొంగిపోయినది. 1939 సెప్టెంబరు 3 న ఇంగ్లాండు ఫ్రాన్సు దేశములు జర్మనీమీద యుద్ధం ప్రకటించినవి. అప్పటినుంచి ఇప్పటివరకు భారత స్వాతంత్ర్య సమస్య ఎడల బ్రిటిషు వైఖరి పాత పంథానే నడచినది. దానికి తోడుగా చర్చిల్ గారు "మాకున్నది అలాగే ఉంచుకో" దలచినాను. బ్రిటిషు సామ్రాజ్య విచ్ఛిన్నకాండకు అధ్యక్షత వహించడానికి నేను ప్రధానమంత్రిని కాలేదని అనెను.

1939 ఏప్రిల్‌లో కొంతమంది భారతీయ సైనికులను ప్రభుత్వంవారు ఏడెను పంపారు. భారత చట్టానికి బ్రిటిషుపార్లమెంటు ఒక సవరణచేసినది. దీనివల్ల యుద్ధసమయంలో రాష్ట్ర పరిపాలనలో కూడా చేయి చేసుకొనేదానికి కేంద్రప్రభుత్వానికి అధికారం ప్రాప్తమైనది. దీనిని నిరసిస్తూ అ. భా. కాంగ్రెసు సంఘము మే మాసంలో ఒక తీర్మానం చేసినది. శాసనసభలో ఏ విధమైన ప్రమేయం లేకుండానే "జర్మనీకి, సార్వభౌముని ప్రభుత్వానికి యుద్ధంవచ్చినద"ని రాజప్రతినిధి సెప్టెంబరు 3 తేదిన ప్రకటించెను. ఈ ప్రకటన మూలంగా భారతదేశం యుద్ధంలో దిగవలసి వచ్చినది. దురాక్రమణకు కాంగ్రెసు వ్యతిరేకమైనా యుద్ధంలో దిగేనిర్ణయం భారతీయులు చేయవలసి యున్నదని కాంగ్రెసువారి అభిప్రాయము. దాన్ని గమనించి రాజప్రతినిధి సెప్టెంబరు 5 తేదీన తనను చూడవలసినదని గాంధీజీకి కబురు చేశాడు. తనసానుభూతి మిత్రమండలివారి పట్లనే ఉన్నదనీ, ఏ ప్రజనినాశము కోరడము లేదనీ, బ్రిటను కూలిపోయినా జర్మనీకి భంగపాటు కలిగినా భారత స్వాతంత్ర్యానికి విలువ ఏమిటి అని సమావేశ అనంతరము గాంధీజీ అన్నాడు. అసలు అప్పుడు తనకు భారత స్వాతంత్ర్యము పట్టనే లేదన్నాడు.

తిరువాత కాంగ్రెసు కార్యవర్గము సమావేశమైనది. గాంధీజీ, సుభాసుబోసు పాల్గొన్నారు. జిన్నా గారికి ఆహ్వానమంపినారు. కాని ఇతర పనుల వలన రాలేనని చెప్పారు. నాలుగురోజుల చర్చ జరిపి ఒక తీర్మానం చేశారు. భారత ప్రజల ఒప్పుదల లేకుండా యుద్ధంలో దింపినందుకు గర్హించారు. సహకారం అనేది పరస్పర ఒప్పుదల ననుసరించియుండవలెననీ, భారతదేశ అభిమానము, సానుభూతి ప్రజాప్రభుత్వ సిద్ధాంతముల ఎడనే ఉన్నదనీ, అయితే ఆ ప్రజాప్రభుత్వమును భారతదేశానికి నిరాకరించినపుడు, దేశములు కలుపజాలరని ఉద్ఘాటించారు. ప్రస్తుత సామ్రాజ్యము లను నిలబెట్టటానికే అయినట్లయితే భారతదేశం ఏ వంగా ఉండవలసినదే అన్నారు. అలా కాక ప్రపంచమంతా ప్రజాప్రభుత్వ సిద్ధాంతమునే నిర్మించడానికైతే, భారతదేశం నిజంగా పాల్గొంటుందన్నారు. కాబట్టి బ్రిటిషు ప్రభుత్వము తమ యుద్ధ ఆశయములను ప్రకటించి వాటినిప్పుడు ఏ క్రమానంలోను, భవిష్యత్తులోనూ భారతదేశానికి ఎలా అమలు జరుపదలచినది తెలియజేయవలసినదని కోరిరి. అ. భా. కాంగ్రెసు సంఘము కార్యవర్గమువారి తీర్మానమును అంగీకరించి, భారతదేశమును స్వతంత్ర దేశముగా ప్రకటించి, సాధ్యమైనంతవరకు ఆ అంతస్తును అమలు జరుపవలెనని తీర్మానించినది.

సెప్టెంబరు 18 తేదీన ముస్లిము లీగు కార్యవర్గము సమావేశమైనది. నాజీ దురాక్రమణను ఖండించినది. అయితే తన సహాకారమునకు రెండు షరతులను పెట్టినది. రాష్ట్రములలో ముస్లిములకు న్యాయము జరుగవలెననీ, భారత రాజ్యాంగాభివృద్ధి ముస్లిములీగు అంగీకారములేకుండా చేయకూడదనీ కోరెనది. తరువాత రాజప్రతినిధి 52 భారతప్రముఖులనుపిలిచి మాట్లాడి అక్టోబరు 17 వ తేదీన కాంగ్రెసువారు వేసిన ప్రశ్నలకు సమాధానము చెప్పెను.

యుద్ధాశయములను కొలిచి చెప్పటానికి సాధ్యము కాదనీ, బ్రిటనుకు మాత్రము స్వలాభాపేక్ష ఏమీ లేదని తెలియజేసెను. భారతదేశమునకు సంబంధించి నంతవరకు 1935 సం॥ లో సర్ సామ్యూల్ హోరుగారు పార్లమెంటులో ఇచ్చిన హామీని గురించి చెప్పి, యుద్ధానంతర ముంజే పరిస్థితులను పురస్కరించుకొని 1935 చట్టమును ఉంచుటయు ఎంతవరకు సమంజసము అన్నది ఆలోచింపబడునని తెలియజేశారు. ఇప్పటికి సంబంధించినంతవరకు అన్ని పక్షాల ప్రతినిధులతో సంస్థానాధీశులతో కలిసిన ఒక సమాలోచన సంఘాన్ని ఏర్పాటుచేసి తద్వారా భారతప్రజాభిప్రాయాన్ని యుద్ధ నిర్వహణ విషయంలో ఏకోన్ముఖం చేస్తామని తెలియజేశారు. దేశంలో ఉన్న భేదాభిప్రాయములను నూనా ఏకరువు పెట్టారు.

కాంగ్రెస్ సమాధానం

ఈ సరిస్థితిలో బ్రిటనుకు తాము సహాయంచేసిన సామ్రాజ్య విధానమును బలపరచి నట్లవునని అందువల్ల మొదటిమెట్టుగా కాంగ్రెసు మంత్రివర్గములను ఉపసంహరించెను.

ముస్లింలీగు

ముస్లింలీగు ఈలోపుగా సమావేశమై మధ్యమార్గాన్ని అనుసరించింది. తను పెట్టిన షరతులకు, ముందు రాజ్యాంగంలో స్థానం ఉండాలంది. లీగు మంత్రివర్గాలు అధికారంలో ఉన్నవి.

తిరిగి రాజప్రతినిధి అక్టోబరు 22 న గాంధీ, రాజేంద్రప్రసాద్ జిన్నాలను పిలిచాడు. జిన్నా గారితో సమాధానము నకు వచ్చిన, తన కార్యవర్గమును విస్తరింపజేసి ప్రజావిశ్వాసమును బడసిన ప్రతినిధులకు స్థానం ఇస్తానని సూచించాడు. కాంగ్రెసు సూచించిన మార్గాలమీదనే సమాధానమునకు వీలున్నదని రాజేంద్రప్రసాద్ తెలియజేశాడు. కాంగ్రెసు కార్యవర్గం నవంబరు 19 న సమావేశమై రాజేంద్రప్రసాద్ రాజప్రతినిధికిచ్చినసమాధానమును ఆమోదించెను. డిసెంబరులో నేషనల్ లిబరల్ ఫెడరేషను వారు యుద్ధానంతరము భారతదేశమునకు అధినివేశప్రతిపత్తి వచ్చునట్లుగా 1935 చట్టము సవరించవలెనని సూచించిరి. ఈలోపుగా జిన్నా కాంగ్రెసుమీద వ్యతిరేక ప్రచార దండయాత్రను ప్రారంభించాడు. కాంగ్రెసుమీద వేసిన నిందలను మధ్యవర్తి ముందు పెడదామని రాజేంద్రప్రసాదు చేసిన సూచనను జిన్నా త్రోసివేసెను. డిసెంబరు 22 విముక్తిదినముగా లీగు జరుపుకొను పట్టుపట్టుటవల్ల గ్రహిలా జిన్నాతో చలపెట్టిన రాయబారములు ఆగిపోవలసి వచ్చినవి. రాజప్రతినిధి 1940 జనవరి 10 న ఒక ఉపన్యాసమిచ్చుచు, భారతదేశము "స్టాట్యూట్ ఆఫ్ వెస్టుమినిస్టర్" రకపు అధినివేశ ప్రతిపత్తిని సాధ్యమైనంత త్వరలో పొందుటయే బ్రిటిషు ఆశయమని తెలిపెను. యుద్ధానంతరము 1935 చట్టము పునర్విమర్శింపబడునని వెంటనే తన కార్యవర్గము విస్తరింపబడునని తెలిపెను. దీనిని ఫిబ్రవరి 6 న రాజప్రతినిధి గాంధీజీకి వివరించి చెప్పెను. ఐతే భారతదేశము మరొకరి ప్రసక్తి లేకుండా తనరాజ్యాంగవిధానమును నిర్ణయించుకొనే పద్ధతిమీదనే తప్ప సమాధానము కుదరదని గాంధీజీ తెలిపెను. 1940 ఏప్రియల్లో రాంఘర్ కాంగ్రెసు అజాద్ అధ్యక్షతను సమావేశమై, కార్యవర్గంవారి తీర్మానమును ఆమోదించినది. ఆ తరువాత మరొకసారి కాంగ్రెసు జననంమున ఇంకా అజాదే అధ్యక్షుడు.

ఏప్రిల్ మేలలో జర్మనీ హాలెండ్ బెల్జియములను ఆక్రమించెను. ఆ తరువాత కొద్దికాలానికే ఫ్రాన్సు పడిపోయింది. చాంబర్లేను స్థానే చర్చిల్ ప్రధానమంత్రిగా వచ్చాడు. జట్లండుస్థానే అమెరీ భారతమంత్రిగా వచ్చాడు. యుద్ధపరిస్థితిలో బ్రిటనుకు కలిగిన అనుభూతిని గమనించి తన దౌర్జన్యరాహిత్య సిద్ధాంతాన్ని వదలి దేశ రక్షణకు తమంతట తాము ప్రయత్నించవలెనని జూన్ 17 న కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నిర్ణయించింది. ఈదౌర్జన్యరాహిత్య సిద్ధాంతముమీద వర్కింగ్ కమిటీకీ, గాంధీజీకీ భేదాభిప్రాయం వచ్చింది.

జులై నెలలో అఖిలభారత కాంగ్రెసు సంఘం పూనాలో సమావేశమై మరొక మెట్టు ముందుకు వెళ్లినది. భారత దేశమునకు సంపూర్ణ స్వాతంత్ర్యమును ఇచ్చుచూ ప్రకటనచేయవలెననీ, వెంటనే కేంద్రశాసనసభలో ఎన్నుకొనబడిన అన్నిపక్షముల విశ్వాసమును రాష్ట్రీయులలోని ప్రభుత్వ సహాకారమును పొందగల తాత్కాలిక జాతీయప్రభుత్వమును కేంద్రములో ఏర్పరచవలెనని కోరిరి. ఈ షరతులు గనక ఒప్పుకొన్నట్లయితే కాంగ్రెసు సంపూర్ణముగా యుద్ధములో పాల్గొనునని అజాదు గారు చెప్పారు.

లీగు వైఖరి

రాజప్రతినిధి ప్రకటనకు లీగు మొదలకుండా ఉరుకొని లాహోరులో ఏప్రెల్‌లో సమావేశమై పాకిస్థానపు తీర్మానమును చేసెను. ఇటలీ యుద్ధములో ప్రవేశించునప్పుడు లీగు కార్యవర్గము బొంబాయిలో సమావేశమైనది. కేంద్రప్రభుత్వము ముస్లింలీగు తదితరపక్షముల మధ్య కుదరవలెనని తీర్మానించెను. కాంగ్రెసు చెప్పిన జాతీయ ప్రభుత్వము హిందూ రాజ్యమగునని, భారతవిభజన తప్ప గత్యంతరము లేదని జిన్నా గారు తెలిపిరి. రాజప్రతినిధి 1940 సం॥ ఆగస్టు 8-వ తేదీన మరొక ప్రకటన చేసెను. రాజప్రతినిధికార్యవర్గ విస్తరణ, జాతీయసలహాసంఘస్థాపన సూచించెను. ప్రస్తుతము రాజ్యాంగసమస్యలు పరిష్కరింపబడగాల వచ్చెను. కాంగ్రెసు వారు ఆగస్టు 18 నుండి 22 వరకు సమావేశమై ఈ సూచనను తిరస్కరించిరి. లీగువారు మాత్రము రాజప్రతినిధి పైబాటించెను సరించి చెప్పినదానిని ఖండించినా, దేశ విభజనమును గురించి ఏ విధో చెప్పనందుకు ఖండించిరి. కేంద్రంలో లీగుకు కాంగ్రెసుతో సరిసమాన ప్రాతినిధ్యాన్ని ఇవ్వాలనీ కాంగ్రెసు రానిఎడల లీగుకు మెజారిటీ ఉండవలెననీ అప్పుడే యుద్ధనిర్వహణకు సహాకారమిచ్చెదమనీ తెలియజేశారు. హిందూమహాసభవారు తమ సహాకారమును నిచ్చుటకు తృప్తిపడిరి. మితవాదులు విస్తరింపబడిన కార్యవర్గము క్యాబినెట్‌గా ఉండి, రాజప్రతినిధి నామమాత్రమైన అధికారిగా ఉండాలని, అధినివేశ ప్రతిపత్తికి తేదీ నిర్ణయించవలెనని అన్నారు.

వ్యక్తి సత్యాగ్రహం

సెప్టెంబర్ 15 న అ. భా. కాం. సంఘము బొంబాయిలో సమావేశమైనది. ప్రభుత్వము పూనా సూచనను అంగీకరింపనందున దానికి కాలదోషము పట్టినది. తిరిగి గాంధీజీ అధిపత్యము వహించెను. ఆయన వాక్స్వాతంత్ర్యమును సమస్యగా చేసెను. కార్యక్రమం సాగింపదలచి ఆయన, రాజప్రతినిధిని సెప్టెంబరు 27 న, 30 న, చూచెను. సమాధానము కుదరలేదు. అక్టోబరు 13 న కాంగ్రెసు కార్యవర్గము సమావేశమై ఆయన తలపెట్టిన ఉద్యమము సాగించెదమని హామీ ఇచ్చిరి. అక్టోబరు 17 న వినోబా భావే యుద్ధవ్యతిరేక ఉపన్యాసము నిచ్చెను. 21 న అరెస్టు కాబడెను. 3 నెలలు విధికైదు వేసిరి. పండిట్ నెహ్రూ అరెస్టై 4 సం॥ శిక్షపొందెను. 1941 జనవరి 3 న కాంగ్రెసు అధ్యక్షుడు అజాదు అరెస్టయి 18 మాసములు శిక్షపొందెను. కిస్టమస్ అవకాశంచేత 1940 డిసెంబరు నుంచి 1941 జనవరి 4 వరకూ సత్యాగ్రహము నిలపబడెను. అప్పటికి 600 సత్యాగ్రహులు శిక్షను పొందిరి. ఈ సత్యాగ్రహమునకు సంబంధించిన వార్తలు పత్రికలు సత్వంగా ప్రకటించుట నిషేధింపబడెను. దానికి నిరసనముగా గాంధీజీ హరిజన పత్రిక నిలిపివేసెను. వేసవికి శిక్షింపబడిన సత్యాగ్రహుల సంఖ్య 20 వేలకు పెరిగినది. ఎంతమందో విజ్ఞప్తులు చేసినప్పటికీ సత్యాగ్రహమును పెంచడానికి గానీ, కుదించడానికి గాని గాంధీజీ ఒప్పుకోలేదు. 41 జులై 22 న భారత ప్రతినిధి కార్యవర్గం విస్తరింపబడెను. ఎం. ఎస్. ఆణే, శ్రీ సర్కార్ పదవిని అంగీకరించారు. సెప్టెంబరు 9 న అట్లాంటిక్ చార్టరు భారతదేశానికి వర్తించదని చర్చిలు బ్రిటిషు పార్లమెంటులో తెలియజేశాడు.

ఈలోపున సత్యాగ్రహము సాగుతూనే ఉంది. డిసెంబరు 3 న కాంగ్రెసు వారందరు విడుదల చేయబడిరి. కాని అంతమాత్రముచే కాంగ్రెసువైఖరి మారుటకు వీలులేదని గాంధీజీ తెలియజేసెను. అఖిలభారత కాంగ్రెసుసంఘం సమావేశపరచవలసిందిగా అధ్యక్షునికి సలహా నిచ్చెను.

1941 జనవరిలో శ్రీ సుభాస్ చంద్రబోస భారతదేశాన్నుంచి అంతర్థానమయ్యెను. మొదట బెర్లిన్‌లో ఉన్నాడనీ, తరువాత జపాన్‌లో ఉన్నాడనీ అన్నారు. ఏప్రిల్ 12, 13 లలో ముస్లింలీగు వార్షిక సమావేశం మద్రాసులో జరిగెను. అప్పుడు పాకిస్థాన్ తీర్మానము లీగు నిబంధనలలో చేర్చబడెను. ఐతే, లీగు వర్గాలలో భేదాభిప్రాయములు చూపట్టెను. పంజాబు, బెంగాలు, అస్సాం ప్రధానులు, 'నేషనల్ డిఫెన్సు' కౌన్సిలులో చేరిరి. సర్ సుల్తాన్ అహమ్మద్ గారిని లీగునుంచి తొలగించిరి.

హిందూ మహాసభ

కేంద్రంలో సగం ప్రాతినిధ్యం అడిగినందుకు లీగును ఖండించెను. యుద్ధానంతరం సంవత్సరంలో అధినివేశ ప్రతిపత్తి ఇచ్చునట్లు ప్రకటన చేయవలెనని కోరిరి. 1941 మార్చి 31 లోపున ప్రభుత్వంనుంచి తృప్తికరమైన సమాధానము రాకపోతే చర్య తీసుకో బడునుండని మధుర సమావేశంలో హెచ్చరిక చేసిరి. ఐతే, చర్య మాత్రం ఏమీ తీసుకోలేదు. 41 డిసెంబరులో భాగల్పూరు హిందూమహాసభ సమావేశమును బీహారు ప్రభుత్వం నిషేధించింది. నిషేధమును అతిక్రమించిరి. ప్రెసిడెంటు సావర్కార్ మొదలయినవారు అరెస్టుకాబడిరి. నిష్పక్షసమావేశం మార్చి 14న సమావేశమై కేంద్ర ప్రభుత్వం ప్రస్నిర్మాణం కావలెనని సూచించారు. ఆ దేశవ్యాపమైన తీర్మానమును లిబరల్ ఫెడరేషన్ నాయకులూ చేసిరి.

సత్యాగ్రహ ఉపసంహారణ

1941 డిసెంబరులో జపాను పెరల్ హార్బరుపై బడినది. బ్రిటను అమెరికాలు యుద్ధము ప్రకటించినవి. కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము డిసెంబరు 23 మొదలు 30 వరకూ, జనవరి 15 నుండి 16 వరకూ సమావేశమై "వ్యక్తి సత్యాగ్రహము ను ...

... సంబంధించి. ... ... భారతదేశ ... ... సమావేశాయను. ... పునర్నియమము ... ... ఈశ్వరం దేను, ముఖ్యంగా ఆక్రమించి బార్మాలో ... ...

(4 వ పేజీ చూడుడు)

ప్రపంచ శాంతికి మహాత్ముని సంప్రతించాలి

సర్ విజయాగారి హితోపదేశం

కాశీ, మే 11: ఆంధ్ర మహాసభా ధ్యక్షులు, అ. భా. క్షత్రియ మహాసభాధ్యక్షులును అగు రాజా సర్ విజయా గారు యీ క్రింది ప్రకటన చేశారు:

సాన్‌ఫ్రాన్సిస్కోలో ప్రతినిధి ప్రతినిధుల సమావేశంలో మార్షల్ స్మట్సు మూలంగానూ ... ప్రస్తావించారు. ...

యుద్ధం పూర్తియైనందువల్ల ...

మద్రాసు కార్పొరేషన్ సభ

కట్టెల రేషను ఎక్కువ చేయాలి

మదరాసు, మే 12: మదరాసు కార్పొరేషను ప్రత్యేక సభయందు టి. వి. ... ప్రతిపాదించగా మదరాసు నగరంలో కట్టెలకొరత తగ్గించడానికి తగిన చర్యలు తీసుకొనవలెనని ప్రభుత్వంవారిని కోరుచు తీర్మానించబడెను. ...

నిరుద్యోగుల్ని ఎక్కువ చేయుట

ప్రభుత్వంవారు యిటీవల ప్రకటించిన ప్రకారం 1945 జనవరినుంచి ...

విజయోత్సవంలో నాయకులను విడిచిపెట్టాలి

వి. వి. గిరిగారి ప్రకటన

మదరాసు, మే 11: మాజీ కాంగ్రెసు మంత్రియగు వి. వి. గిరిగారు యిలా ప్రకటించారు: ...

గుంటూరు వైద్యసంఘం

...

హిందీ తరగతులు ప్రారంభం

...

పట్టణ వార్తలు

డిటెన్యూల విడుదల

...

అధ్యాపకుల మార్పు

...

డిప్టీ కలెక్టర్లు

...

చేనేత వస్త్రాల ఎగుమతి

...

రాష్ట్రకాంగ్రెసుకార్యవర్గం

కమ్యూనిస్టు చర్యల ఖండన

బెజవాడ, మే 8: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఎక్జిక్యూటివ్ కార్యవర్గం నిన్న ... సమావేశమైనది. ...

నెహ్రూకు నిధి సమర్పణం

కమలాస్మారక ఆస్పత్రికి రూ 10 లక్షలు కావాలి

...

ఇక ఆర్థికరంగంలో సంఘర్షణలు?

అమెరికా శాసనసభ కమిటీవారి సూచనలు

వాషింగ్టన్, మే 11: యుద్ధానంతరం విదేశాలమధ్య ఆర్థికరంగంలో సంఘర్షణలు ప్రారంభం కావచ్చు ననీ, ఆ సంఘర్షణలు స్థిరశాంతిస్థాపనకు మిత్రరాజ్యాలు వేసేపునాదులనే కూల్చి వేయవచ్చు ననీ అమెరికన్ శాసనసభ యుద్ధానంతర ఆర్థిక విధానసంఘంవారు ప్రకటిస్తున్నారు.

ఈ సంఘంవారు ఈ క్రింది సూచనలు చేస్తున్నారు: (1) అంతర్జాతీయ బ్యాంకు ప్రైవేటు ఋణాలుకూడా ఇచ్చి దీర్ఘకాల నిర్మాణ కార్యక్రమాలకు సహాయపడాలి. (2) ఎగుమతి, దిగుమతి బ్యాంకు ఎక్కువచేయాలి. (3) జాన్సన్ శాసనాన్ని రద్దుచేయాలి ... (4) విదేశీయ కరెన్సీల అంతర్జాతీయ నిల్వకు ఏర్పాటుచేయాలి (5) ...

జపాను యుద్ధంఇంకా సం॥రం సాగుతుంది

మాజీ బ్రిటిష్ రాయబారి ప్రకటన

లండన్, మే 12: 1941 లో జపాను ...

హాంగ్రీ ఒడంబడిక

మార్పుకు టర్కీ ఇష్టపడదు

...

నార్వే నాజీ పక్షపాతులు

...

కాన్రాడ్ హెస్సెన్ ఆత్మహత్య

...

జర్మనులు డెన్మార్కునుంచి బయటికి పోవాలి

...

కథ

'నిరుపమ కల్యాణం'

శ్రీ ఈరంకి వెంకటరావు

నేను రెండేళ్లబట్టి నిరుపమాదేవికి పాఠాలు చెబుతూన్నాను. ఆమెను నేను మొదట చూసేటప్పటికి పన్నెండేళ్లు, ఇప్పుడు పదునాలుగు. కాని వాళ్ల తాతగారు ఆవిడ కిప్పుడే పద్నెండేళ్లు నిండాయి అనేవారు. వాళ్లవాళ్లంతా చాలా పూర్వకాలం వాళ్లు. నేనాఅమ్మాయికి పాఠం చెబుతున్నంతసేపు వాళ్లయింట్లో చాలా కాలంనుంచి పనిచేస్తున్న హరి కాపలాగా కూర్చునేవాడు. అప్పుడప్పుడు ఏమీ పనిలేని వాళ్ల తాత నేను పాఠాగా కబుర్లతో కాలంగడిపేస్తున్నానేమోనని మా గదిలోకి వచ్చేవాడు. నిరుపమ తన ముక్కు చివరి భాగం బల్లకి తగిలేటంతగా తలవాల్చుకుని కూర్చునేది. ఆమె శరీరం చాలా ముడుచుకుని ఉండేది. వేసంకాలంలోనూ, చలికాలంలోనూ కూడా పొడుగు చేతుల జుబ్బారవిక తొడిగేది. శరీరం యొక్క ఆకారం కనుపించకుండా చీకతో పూర్తిగా కప్పుకుని కూర్చునేది; ఆమె చేతివేళ్లు మినహాగా,

పైవిటివాళ్లకి, మూగవాళ్ళకి పాఠం చెప్పటం చాలా కష్టం. నేను చాలా సార్లనుకున్నాను. అన్నట్టి మానుకుందామని కాని ప్రతినెలా ఒకట్లో తారీఖుకి 20/-రూ లెలా దొరుకుతాయ నాలోచించి ఆ సాహసకార్యం చెయ్యలేదు. నాలో నేనే స్త్రీ అంత విధేయతగాను, సిగ్గగాను ఉండటం ఒక అలంకారమని సరిపుచ్చుకుని నిరుపమ మంచిగుణాల్ని క్షమించాను. వాళ్ల తాత అనేవాడు మానిరుపమ పెద్దదానిలా కనిపిస్తుంది. దాని అసలు వయస్సు కన్నా, ఎక్కడైనా మంచి యువకుడుంటే చూడు నాయనా.... "ఓ అలాగేనండి" అనే వాణ్ణి లోలోపల "ఇంతసిగ్గు దొంతరని ఎవడు పెళ్లాడతాడో" అనుకుంటూనే నాయనతో మాట్లాడే టప్పుడుఆమెలో ఎటువంటి మార్పు లొస్తాయోనని ఒక చిన్న చూపు చూసేవాణ్ణి కాని ఆ వ్యక్తిలో ఎక్కడా చలనం లేదు.

మా నాన్న మా అమ్మకి, నాకు ఒక దమ్మిడీ అయినా మిగల్చకుండా పోయాడు. నేనూ, మా అమ్మ, మా మామయ్య పోషణవర్గంలో చేరాం. ఆయనకి డబ్బు ఇవ్వాలని ఉండేదిగాని ఇవ్వలేక పోయేవాడు. కాని నా చదువు ఏదో స్కాలరు షిప్పుమీద జరిగిపోయేది. నిరుపమ తండ్రికి మా స్థితి తెలుసు అందుకనే నాకీ సహాయం చేశాడు. కాని నాలాంటి యువకునికి అటువంటి పూర్వాచార పరాయణుల ఇంట్లో పని పనికిరాదు, కాని, ఏమైనా నా విధి ఏమిటంటే ప్రతిరోజు ప్రొద్దుట ఆరున్నర గంటలకు అక్కడ హాజరవటమే. (ఆదివారాల్లేవు.) నా సైకిలు గంటవ్వాయింది అక్కడనుంచి గదిలోకి వెళ్లి నా కుర్చీలో కూర్చునేవాణ్ణి. నుంచు ముసలాయన తొంగిచూసి వెళ్లేవాడు. ఆ తరువాత సరిగ్గా రెండు క్షణాలకి నిరుపమాదేవి గదిలో ప్రవేశించేది. ఆమె అడుగులు నిశ్శబ్దంగా ఉండేవి; కళ్లు అధోముఖంగా ఉండేవి. ఒళ్లంతా చీర ముసుగులో భద్రంగా దాచుకుని పెద్దపుస్తకాలకట్ట మోసుకుని వచ్చేది. ఏదిమైనా చెప్పకుండా, "హోంవర్కు" పుస్తకం నా ముందర పెట్టేది. సిగ్గు అనేది అంటు వ్యాధివంటిది. అయితే నేను ఆ రోగంతో బెబ్బులాడి ఒక దస్తులోనో, లేకపోతే కుర్చీ అటూ ఇటూ యీడ్చుకునో నేను కార్యక్రమంలోకి దిగేవాణ్ణి. యీ లోపు నావిక ఇంగ్లీషు పుస్తకంతీసి దృష్టిని దానిమీదే కేంద్రీకరించేది. ఇదే మా దినచర్య.

మాయింటి ప్రక్కనే ఇంట్లో పిల్ల వుంది. ఆ అమ్మాయి నిరుపమకి పూర్తిగా వ్యతిరేకం. సుమిత అనే పేరుకి ఆ అమ్మాయిని సుమీ అని పిలిచేవారు. సుమి కేకోశాన్ని సిగ్గులేదు; ఎందుకల్లంటే ఏ సమయంలోనైనా సరే మాయింటికి పరుగెత్తుకుంటూ వచ్చేది. కరుకుగా నాతో హాస్యలాడేది. ఒకప్పుడైనా నేను పడుకుంటే ముగంమీద సున్నంతోనూ, సిరాతోనూ చుక్కలు పెట్టేది. త్వరలో పట్టభద్రుణ్ణి కాబోతున్న నాగౌరవానికి భంగం కల్గించేది. నేనన్ని సార్లు అలాచెయ్యొద్దని చెప్పాను. వినందే. నన్ను పేరు పెట్టి పిలిచేది. నా పుస్తకాలు లాగుకునేది. వాళ్ళనాన్నకి బాగా నచ్చుంటేనంటల్ల ఆ అమ్మాయికి కూడా గౌరవముండేది. వాళ్ళమ్మ ఆ అమ్మాయివద్దర లేనప్పుడు తిట్టేదిగాని, దగ్గర వున్నప్పుడు నవ్వుతూ నవ్వుతూ ఊరుకునేది. ఇంకనూ అమ్మకి సుమి అంటే చాలా ఇష్టం ఎందువల్లంటే నా తర్వాత ఒక ఆడపిల్ల పోయింది. అదే గనక బ్రతికుంటే సుమంగా సుమిలాగుండేది. సుమి యీ అభిప్రాయాన్ని తనకు వీలుగా తీసికొని అల్లరి చేసేది. మా అమ్మకి తనుచూసిన పిల్లలందరిలోకి సుమే బాగా నచ్చిందట. తన కూతురే ఉన్నా ఇంతలా తనకు నచ్చేది గాదట. నేను సరదాగా అనేవాణ్ణి "మీ కోడ లొచ్చేదాకా అలాగే ఉంటుందిలే" "ఏమో ఎవరదృష్టం ఎలాగుంటుందో, సుమి నాన్నకి బాగా చదువుకున్న వాడు కావాలట" అనేది మా అమ్మ.

ఓహో ఇదా నీ మనస్సులో అభిప్రాయం అనుకున్నాను. ఒక ఆదివారం నాడు "సుమీ ఇలా రావే" అన్నాను సుమితో.

"ఎందుకూ" అంది బొమలు ముడివేస్తూ కరుకుగాను.

సుమి పరుగెత్తి వెళ్లిపోబోయింది.

"ఆగు" అన్నాను. చప్పట్లుకొడుతూ.

"నువ్వొక్క రాగిమంటే ఆగుతానను కొన్నావు కాబోలు."

"ఏం! ఎందుకాగకూడదు."

"నా కిష్టంలేదు గాబట్టి."

"అంతా నీ యిష్టమే అనుకున్నావు గాబోలు. మీ నాన్నగారు నిన్ను నా దగ్గర లెక్కలు నేర్చుకోమన్నారు."

"పోను."

నేను సుమిని నవ్వుతునే స్కూలు మేష్టరులాగ ఆమెకళ్ళల్లోకి చూసేవాణ్ణి. "నీకు సిగ్గులేదూ, నా దగ్గర చదువుకునే నిరుపమని చూడు. ఎంతో బుద్ధిమంతురాలు. నేను రెండేళ్లబట్టి చదువు చెబుతున్నా ఆ అమ్మాయి నాతో సాకరైనా మాటలేదు. ఆ అమ్మాయిదగ్గర నువ్వెందుకు పనికొస్తావు?"

ఎంతల్లరిదైనా యీ మాటలకి సిగ్గుపడిపోయింది. కళకళలాడ తగ్గిపోయింది. "ఆ గాడిదంతా నా కెందుకు" అంది.

"నువ్వు నేర్చుకుని బాధపడవలెవని"

"నా ఉదాహరణ లేమీ అక్కర్లేదు. నీ అవతారాలు నువ్వే దాచుకో" అని నవ్వుతూ వెళ్లిపోయింది.

అప్పుడు నేను గ్రహించాను. ఇదంతా సుమి తండ్రికి ఆ రాబమే నని. మా అమ్మకు కంరి పట్టుదలుండదనీని. కాని మా అమ్మ అప్పుడప్పుడంటూ ఉండేది నా కెప్పుడు పెళ్లయినా ఒకసారి గా దంటూ ఉండాలనీ, ఆయన నా చదువుకు సహాయం చెయ్యాలనీని.

నేను వంటింట్లో కెళ్లి చూసేటప్పటికి సుమి వాల్వా తింటూంది. "ఏం! బావా! అత్తయ్య, చాలా బాగుంది, నీవీ ఇంకొంచెపెయ్యి" సుమి ఇంకొంచెం తినేదేగాని, నన్ను చూసి మానేసింది. "అత్తయ్యా అడుగో నీసుపుత్రరత్నం, ఇక్కడ కెందుకొచ్చాడు? వాళ్ల ఆదర్శప్రాయురాలైన శిష్యురాలివద్దర కెళ్లమను.

"అమ్మా సుమికేమీ పెట్టకు, నువ్వు పాడుచేస్తున్నావు దాన్ని. నేనంటే గౌరవమే లేదు." అన్నాను.

నేను ఇలాగా మా రోజులు గడవాగా నడిచేవి. ఒక రోజుని మాఅమ్మ హఠాత్తుగా నన్ను పెళ్లి గురించి కదిపింది. నాకాశ్చర్యమేసింది. ఆవిడకు గాదే పిచ్చిపట్టిందా అనిపించింది. నేనే ఏదో నలుగురి ధర్మాన్ని బ్రతుకుతున్నాను. అలాంటప్పుడు ఇంకొదాన్ని కూడా నా దౌర్భాగ్యాన్ని పంచుకుందుకు తెచ్చుకోవాలా?

"నీ మామయ్య కోడిపోడురా యీ సంగతి. సుమితండ్రికూడా ఇష్టంగానే ఉన్నాడు. ఆయన కొక్కతే కూతురు. బోలెడంత డబ్బుంది. ఆయన నీలాంటి అబ్బాయికోసమే వెతుకుతున్నాడు" అంది మా అమ్మ.

"నీకీ కొత్తతా ఎవరు చెప్పారు" అన్నాను;

"నాకేం బాబూ, నీమంచి నువ్వే ఆలోచించుకోవాలి, రాణి, రాణిగారితో అర్థరాజ్యం వస్తోంది." అంది మా అమ్మ.

"ఆ! చాల్లే! అక్కడితో ఆపు." అని నేను వెళ్లిపోయాను, అయినా నాబుర్ర యీ విషయంగురించి ఆలోచిస్తోంది. ఆ తరువాత సుమితో మాట్లాడడానికి నా కొక అవకాశం కలిగింది.

"ఇలా చూడు! నువ్వుమాయింటికి రావడం మానెయ్యకూడదూ?"

"ఎందుకు మానాలి" అంటూ నాకళ్ళల్లోకి చూసింది.

"ఎందుకా? నీకూ, నాకూ పెళ్ళవుతోంది గాబట్టి"

"ఆ! పోనూ మొరటుతనం" అంటూ నా వీపుమీద ఒక చరుపు చరిచి పారిపోయింది.

నా కాశ్చర్యమేసింది ఆ చేష్టలకి. నా వీపు తడుముకుంటు కూర్చున్నాను.

ఆవేళసాయంత్రం మామయ్య డబ్బు యొక్క ప్రాముఖ్యత గురించీ, దాని లాభాల గురించీ ఒక చిన్న ఉపన్యాసమిచ్చాడు. నేను కూడా లొంగిపోయాను డబ్బు మహాత్మ్యానికి.

ఒకరెండ్లాళ్ళల్లో వ్యవహారాలన్నీ చక్కబడ్డాయి. అందరూ, నేను సుమిని ప్రేమిస్తున్నా ననుకొనేవారు. కాని సుమి నా తలలో అటువంటి తలపుల్ని రేకెత్తించలేకపోయింది. సుమి మాయింటికి రావడం మానలేదు గాని కొంతమట్టుకు తగ్గించింది రావడం. సుమి నాకాబోయే భార్య అని నే నమ్మలేక పోయేవాణ్ణి. సుమంటే నాకిష్టమే గాని నేను ప్రేమించలేక పోయేవాణ్ణి.

పెళ్లి రోజులు చాలాదగ్గర కొచ్చాయి. ఇంక సుముహూర్తం రెండు రోజుల్లోనే ఉంది. గులాబీరంగు కాగితంమీద బంగారపు అక్షరాలతో వ్రాసిన శుభలేఖలు అన్ని వేపులా నడిచాయి. మామూలుగా దినచర్య ప్రకారం ఆవేళ నిరుపమకి పాఠం చెప్పాను. ఇంక కొద్ది రోజులు శలవని గాలి వారికి. హరిగాడు కూర్చునే బల్లాఖాళీగానుంది. ఇంక నేనెవరితో మాట్లాడతాను? ఎవరిని పలకరించడానికి నోరు తెరిచాను. యీకాడు మాటలకోసం తడబడ్డాను. చివరికి ఒక శుభలేఖ బుట్లోంచి తీసి

"మీ తాతగారు లేరా?" అన్నాను.

నిరుపమాదేవి తలకాయ ఊపింది "లేరు" అన్నట్లుగా.

"ఇప్పుడు వారొస్తారా?"

సమాధానం లేదు.

"ఇదిగో యీ ఉత్తరం వారికి" అని "పెండ్లిపిలుపు" అని వ్రాయబడివున్న శుభలేఖని బల్లమీద ఉంచాను. నిరుపమ దేహమంతా ఒణికింది, ఆమెచీర ముసుగులోంచి ఒక తెల్లటిచెయ్యివచ్చి ఆలేఖని తీసింది. ఆమె దాన్ని చింపి చదివింది. ఆమె ఆతృతగా నా కళ్లల్లోకి చూసింది. ఆ చూపులు క్షణంగా నామీదవడిన మంత్రముగ్ధుణ్ణి చేశాయి. ఆ మొకళ్లు చూడడం నాకిదే ప్రథమం. నేను వెంటనే ఆమె దగ్గరనుంచి ఆలేఖ లాక్కున్నాను. దాన్ని చింపివేశాను. వెంటనే గదిలోంచి అవతలపడ్డాను. ఇదంతా ఎందుకుచేశానో నాకే తెలియదు. వెంటనే సైకిలు ఎక్కి మరొకసారి నిరుపమకేసి చూశాను. ఆమె అక్కడనే కూర్చుని మొగం చేతులతో కప్పుకుంది.

మరునాడు పక్కమీదనుంచి బద్ధకంగా లేచాను. నాకు ఆశ్చర్యకరమైన కలవచ్చిందని మా అమ్మతో చెప్పాను. మా అమ్మ "ఏమిటి"ని అడిగింది. "నువ్వువినకూడదమ్మా" అన్నాను. మా అమ్మకి వినాలన్న ఆతృత హెచ్చయింది. నన్ను చెప్పమని తొందర జేసింది.

"నేను నాన్న గారిని చూశాను" అని ఆగాను. "నువ్వు చూశావా?" అని ఆవిడ ప్రశ్నించింది. "అవును యీ గదిలో ఉన్నంత స్పష్టంగా చూశాను. ఆయన నాతో ఇలా అన్నారు. "అబ్బాయి నువ్వు రెండునెలల్లో నాదగ్గరికి వచ్చేస్తావనుకుంటాను. నువ్వురావడం నాకిష్టంలేదు. నువ్వే బతికి; సుఖంగా ఉండడమే నాకిష్టం; మీ అమ్మని సుఖపెట్టు. కాని నువ్వు పెళ్లి చేసుకోబోయే పిల్ల రెండు నెలల్లో విధవౌతుంది."

యీ మాటలన్నీ మా అమ్మ ఆశ్చర్యంగా విని, ఆఖరున ఒక పెద్దగా పరిచింది; మరొక క్షణంలో యీవార్త అందరికీ లిసింది. సందడంతా తగ్గిపోయింది. వేడుక ఆపుచేయించింది. వార్తానారు లీవార్తని సుమి యింటికి తీసుకెళ్లారు, ఈ లోపుని నేను నా సైకిలుమీద అతివేగంగా నిరుపమ యింటికి దారితీశాను.

బుద్ధిమంతులైన చదువరులు నేనీ పని చేసినందుకు నన్ను చివాట్లు వేస్తారని తెలుసు. అయితే ఏంచెయ్యను నిరుపమ తనకళ్ల నెందుకెత్తాలి?

వారఫలాలు

శ్రీ రావినూతల ఆంజనేయులు

[లగ్నఫలములను జన్మలగ్న, చంద్ర (గోచార) లగ్నముల ననుసరించి గ్రహించునది. దశాభుక్తుల ననుసరించి ఫలితములు మారగలవు గాన పరమప్రమాణముగ నెంచరాదు.]

మే 14-వ తేది మొదలు 20-వ తేది వరకు

గ్రహస్థితి

రవి (వృషభం) కుజశుక్రులు (మిథునం) బుధుడు (మేషం) గురువు (సింహం) శని రాహువులు (మిథునం) చంద్రుడు(మిథున, కటక, సింహాల్లో) 15 చంద్ర శని, చంద్ర రాహు (ఏకాంశస్థితి) 16 రాహు కుజ (కేంద్రస్థితి) 17 కుజ చంద్ర 20 గురు చంద్ర (కోణస్థితి).

ధరలు

ప్రత్తి (జారిల్లా) నూలు- వస్త్రాలు

ఈ వారంలో జారిల్లా స్పెక్యులేషన్ ఇంకా కొంత ధర తగ్గుతుంది. నూలూ వస్త్రాలూ నిలచియుంటవి.

వెండి - బంగారాలు

15 కొంత తగ్గి మరల ఆసాయంత్రమున్నంచే కొంత ప్రోత్సాహం పొందుతవి. కాని వ్యాపారంలో ఉత్సాహం యుండదు.

వాటాలు

15, 16 మందం, 15 కొంచెం తేజా 18 నుంచి నిలకడ.

ధాన్యాలు-ఆహారవస్తువులు

పొట్టుధాన్యములూ, నూనెలూ, వేరుశనగ,ఆముదపప్పులూ క్రమేణా నెమ్మదిగా పెరుగుతవి. మసాలావస్తువులూ పసుపూ నిలచియుంటవి.

ముహూర్తములు

18 తేది ఉదయం 10-30 గంటలకు అన్నప్రాశన అక్షరాభ్యాసాలకు అనుకూలం.

లగ్నఫలాలు

మేషం(అశ్వని,భరణి, కృత్తిక 1 పాదం)

ఈవారంలో యత్నకార్య సానుకూలతవల్ల కొంత మనశ్శాంతి కలుగుతుంది. ఉన్నతాసంపల్ల కొంత ఆవారోగ్యం 16 నుంచి కలుగవచ్చు. ముఖ్యమైన ప్రాణాలూ పరిష్కారాలూ పై వారానికి అపకటం నుంచిది. సమాజంలో అల్పులతో తరక్కవిత రాక్కలు కలుగుతవి. ప్రయాణం సాగడం కష్టం. మిత్రత్వంలో మెలగి పనసాధించ యత్నాలు జరుగుతవి. జాగ్రత్తతో యుండండి 15 శుభవార్త.

వృషభం (కృత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈవారంలో మీరు ముఖ్యంగా మీ వ్యాపార పరిస్థితులు విప్రతికక్షులకు గోచరించకుండా జాగ్రత్తతో నడుచుకోవటం అవసరం. పత్రాల్లో ఆలోచించకుండా చేవ్రాళ్లు పెట్టవద్దు. ప్రయాణం, పరిష్కారాలూ, నూతన ప్రయత్నం 16 మధ్యాహ్నంనుంచీ 18 సాయంత్రం వరకూ లాభకరం. 19, 20 ల్లో ఎదురువచ్చే వార్తలు సమయానికి రానందువల్ల విసుగు కలుగుతుంది. 15, 16 అస్థిరత, అజాగ్రత్త

మిథునం (మృగశిర 3,4పాదాలు, ఆరుద్ర, పునర్వసు 1,2,3 పాదాలు.)

ఈవారంలో మీకు క్రూరగ్రహ ప్రతికూలత ఎక్కువగాయుంది. ఇది ఆర్థిక ఆరోగ్య పరిస్థితుల్లో కొంత ఇబ్బందులు కలిగిస్తుంది. కాన ఆహారవిహారాల్లో జాగ్రత్తతో యుండండి. వ్యాపార ఉద్యమాలు యథాప్రకారం నడుస్తవి. ఉద్యోగంలో బాధ్యతలు నా కొంత చేస్తుంది. 19,20 ల్లో వ్రాతలూ నూతనయత్నం జనక లాభకరం. 15. 16 కొరవడిన ఖర్చు లూ 17 చోరభయం.

కర్కాటకం (పునర్వసు 4వ పాదం. పుష్యమి, ఆశ్లేష.)

ఈవారంలో ప్రశాంతత లాభదాయం అస్థిరంగా తలపెట్టిన కార్యాల్లో విజయాన్ని సూచిస్తుంది. స్పెక్యులేషన్ వ్యాపారం లాభకరం. ఆస్తి పరిష్కారాల్లో కలిసిన చిక్కులు విడిపోతవి. ప్రయాణం 17, 18 ల్లో తప్ప లాభించదు. వారాంతంలో పెద్దవారితో కలహం, దానధర్మాలవల్ల డబ్బుఖర్చు కలుగుతవి. వ్యవయములో శని శుభ కార్యాలకు ఆటంకం కలిగిస్తాడు, కాని గురుకృపవల్ల నెరవేరుతవి.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1 పాదం)

ఈవారంలో లగ్నాధిపాధిపతుల అనుకూలత కుటుంబ ఆర్థికపరిస్థితుల్లో కొంత మేలును సూచిస్తవి. ఉద్యోగ, నౌకరీల్లో పైవారి ఆదరణ, ప్రయాణాలవల్ల ఉత్సాహం కలుగుతవి. కాని బంధువులతో విరోధం కొని తెచ్చుకోవడం జరుగుతుంది. 15, 16 ల్లో నీచులతో కలహం. కాని వ్యవహారవిజయం 19, 20 ఇంటుభోజనం, అతృప్తి.

కన్య (ఉత్తర 2, 3, 4 పాదాలు హస్త, చిత్త 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ పరిస్థితుల్లో కొంత అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. కాని ఇతరులమాట నమ్మకండి మీముందే లాభం ఉండదు. వచ్చేవారోత్సవ బంధువుల వల్ల విపరీతఖర్చులు కొన్నిస్తున్నవి. ప్రయాణం 15, 16 ల్లో అరకరం కొనవచ్చు. విద్యార్థులకు శ్రద్ధగా చదువవలెయుంటుంది. గొప్పవారి పరిచయం కూడా కలుగుతుంది. 17, 18 ల్లో శుభవార్తలు వస్తవి.

తుల (చిత్త 3,4 పాదాలు, స్వాతి విశాఖ 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ సమర్థతను ప్రకటించి నిజ గూర్చి పొందు అవకాశాలు చాలా యున్నవి. ఆ స్థిరపరిష్కారాలు చాలా చిక్కగానేయుంటవి. మీరాదానికి ప్రాయపలసిన వ్రాతలు చేరుకుంటవి. డబ్బుకొంత చేతికివస్తుంది కాని ఆగదు. ఉద్యోగ వృత్తుల్లో సందేహాలు వీడ్పడుతవి కాని అవకాశం ఇవ్వకండి. గొప్ప ఘనకార్యం సాధించ సమయం ఇదేనని జ్ఞప్తియుంచుకోండి. దైవధ్యానం, భావసామ్యమూ సిరవేరుతవి.

వృశ్చికం (విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ వారంలో తలపెట్టినపనీ ఉత్సాహంతో సాగవు. ఉద్యోగ నౌకరీల్లో గత వారంకన్నా విశ్రాంతి హెచ్చుతుంది. వ్యాపారంలో ఉమ్మడి బేరం చిక్కులనూ తగాదాలనూ పెంచవచ్చు. ఇరుగుపొరుగుతో తగవులు కలుగుతవి. ప్రయాణం శ్రమతో కూడియుంటుంది. మంత్రం మీద మనస్సిమితం తగ్గడానికి కారణాలు ఎక్కువవుతవి. ఆదాయం చాలక అప్పుపట్టవలసి యుంటుంది. 20 శుభవార్త.

ధనుస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదం)

ఈ వారంలో వృత్తివ్యాపారాలు వృద్ధికై ఎక్కువగా ఆలోచనలు చేస్తారు; ఇంట్లో ఉద్యోగులకు ఆరోగ్యభంగం, తలపెట్టిన పనులకు ఆటంకాలూ, పరిష్కారాల్లో వివాదాలూ కలుగుతవి. సమాజంలో గౌరవాధిక్యతా, గొప్పవారివల్ల సాయం, 19. 20 లో కలగవచ్చు. వ్రాతలపై మనస్సు నిలవదు. తలపెట్టిన కార్యలపై మనస్సు నిలవదు. 14 శుభవార్త. తృప్తి.

మకరం (ఉత్తరాషాఢ, 2,3, 4 పాదాలు శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు


ఈ వారంలో మీరు కొన్ని క్రొత్త చిక్కులు ఎదుర్కొనవలసి యుంటుంది. కుటుంబంలో కొన్ని తలవని చిక్కులు ఏర్పడుతవి. ప్రయాణం 17, 18 ల్లో అవసరం. బంధుమిత్రులతో, సరస సల్లాపాలతో ఎక్కువ కాలంగడుస్తుంది. ఉద్యోగులకు పనులు లేవడంవల్లా, అజీర్తులవల్లా ఆరోగ్యం సరిగా యుండదు. చదువు సాగదు. శుభాహ్వానాలూ, శుభకార్య ప్రవేశం కలుగుతుంది

కుంభం (ధనిష్ఠ 3, 4 పాదాలు శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీ ఆదాయ వ్యయాలు మామూలుగానే యుంటవి. మీ రాకకై ఎదురుచూస్తూ వార్తలువస్తవి. వృత్తి ఉద్యమాల్లో కొంత జవాబుదారీ హెచ్చుతుంది. స్పెక్యులేషన్ తలపెట్టవద్దు. అల్పులు మీ ప్రయత్నాల్లో నిరుత్సాహం కలిగిస్తారు. కాని వారిని నమ్మకద్దు. క్రమవృధావాదు. సారస్వత ప్రయత్నం, చదువూ చక్కగా సాగుతవి. వ్రాతలు ఫలవంతం.

మీనం (పూర్వాభాద్ర 4 పాదం ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారంలో రవిచారం శుభయోగాన్ని సూచిస్తుంది. మీ మనోబలాన్నీ, విజ్ఞానాన్నీ సమయంలో వినియోగించ కలుగుతారు. అందుకు తగిన అవకాశాలు కూడా మీ మీ వృత్తి ఆశ్రితాలకు అనుగుణంగా ఏర్పడుతవి. ప్రయాణం సాగదు. ప్రసుమంలో కొంత ఆర్థికంగా చిక్కుకలుగుతుంది. కాని సద్దుకోగలుగుతారు. దూరపు మిత్రులనుంచి ఆశించిన పూర్వకమయిన వార్తలు అందుతవి. 19, 20 శుభవార్త, లాభం.



ఆంధ్రపత్రిక 7

బ్రిటను - ఫ్రాన్సు యుద్ధప్రకటన

"హిట్లరుతత్వము నాశనంచేయాలి: గత్యంతరంలేదు"

-ఛేంబర్లేన

3-9-39 రవి ఉదయం 11 గంటలకు ఇంగ్లండు జర్మనీపై యుద్ధమును ప్రకటించెను

సాయంత్రం 5 గంటలకు ఫ్రాన్సు జర్మనీపై యుద్ధమును ప్రకటించెను

జర్మను విమాన దండయాత్ర








ముస్సోలినీ, హిట్లర్‌లు ఇరువురూ ప్రారంభించిన ద్వితీయ ప్రపంచసంగ్రామాన్ని వీరు ముగ్గురూ (మార్షల్ స్టాలిన్, ప్రధాని చర్చిల్, ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్) ముగింపు చేసినారు.



వివిధరంగములలో శత్రుసేనల సంహార కార్యక్రమమున శౌర్య సాహసాలతో భారత సైనికులు సాగించినారు.



జర్మని విదేశాంగమంత్రి ప్రాంక్‌కాపేగ్



ఆఫ్రికా, ఇటలీ రంగాలలో మిత్ర విజయమునకు భారత సైనికులు హెచ్చుగా తోడ్పడినారు.

REUTER THIRTYFIVE G P 62 M T F


CEREMONEY ONE:-

RHEIMS MAY 7: ALLIES TODAY OFFICIALLY ANNOUNCED THAT


GERMANY HAD SURRENDERED UNCONDITIONALLY. REUTER

DRM ASV ..ARR 8,50. P M

REPEATING



మాస్కోలో రష్యా ఫ్రెంచ్ ఒడంబడికపై సంతకం




రష్యా, జర్మనీ యుద్ధరంగంలో ఒక దృశ్యం; నాజీ రక్షణస్థానాన్ని రష్యన్లు నాశనం చేస్తున్నారు. జర్మనీమీద ప్రకటన 22 జూన్ 41.




1944, జూన్ 6-న ఉత్తర ఫ్రాన్సుపై మిత్రబలాలు పెద్ద ఎత్తున దండయాత్ర జరిపినవి. ఈ దండయాత్ర ప్రారంభమై యున్న 6-వ తేదీకి సరిగా 11 నెలలు నిండినవి. ఫ్రాన్సుపై దండయాత్ర వార్తను లండన్ ప్రజలు పత్రికలలో బహుశ్రద్ధగా చూస్తున్నారు.




శరణువేడిన నాజీ ఫ్యూరర్ డోనిట్జ్



సీగ్‌ఫ్రీడ్ రక్షణాల ఛేదించుకొని జర్మనీలోనికి మిత్రసైనికబలాల పురోగమనం.



గ్రీసుసేనల పారమార్చి విజయమును సాధించిన మిత్రసేనలు



రోమ్ నగరంలో మిత్రసేనల విజయప్రవేశ దృశ్యం



లొంగుబాటు పత్రంపై సంతకం చేసిన కలనల్ జనరల్ గస్టాఫ్ జాడ్



మే 7 వ తేదీన రీమ్స్‌వద్ద జనరల్ ఐసెన్‌హోవర్ కార్యాలయములో జర్మనీ ప్రభుత్వ ప్రతినిధులు లొంగుబాటు షరతుల పత్రముపై సంతకములు చేయుచున్నారు. మధ్య కూర్చొని సంతకము చేస్తున్నవారు జనరల్ గస్టాఫ్ జాడ్ (జర్మనీ చీఫ్ ఆఫ్ స్టాఫ్) వీరికిరు ప్రక్కలా జర్మన్ నౌకాదళాధిపతి ఫాన్ ఫ్రీడ్‌బర్గ్ (కుడివైపు) మేజర్ జనరల్ విల్‌హెల్మ్ ఓక్సీనస్ (ఎడ్ ఎయిడ్-డి కాంప్.)











యూరప్ యుద్ధరంగము లన్నింటిలోనూ నాజీసేనల పరాజయము మిత్ర విజయమును సాధించిన సేనానులు జనరల్ క్లార్క్, ఫీల్డ్ మార్షల్ అలెగ్జాండర్, ఝుకొవ్, రొకొస్సొవిస్కీ, కొనివ్, జనరల్ ఐసెన్‌హోవర్, ఫీల్డ్ మార్షల్ మాంట్గుమరీ.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras